# కొనుగోలు దారుడు....
# ప్రశ్నించే తత్వం నేర్చుకోవాలి

....హక్కుల పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం..!! ..... పుట్టపర్తిలో 16వ వినియోగదారుల అవగాహన సదస్సు.

.... ఒకే సంస్థ ఒకే గళం... ఇది మైలురాయిగా మారాలి.

...... సాయి నడియాడిగిన నేలపై.. జాతీయ సదస్సు.

.... క్యాప్కో స్టేట్ చైర్మన్ సురేష్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు.

--...16వ జాతీయ వినియోగదారుల సదస్సులో....జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్





# సీమవార్త

## రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 ఆదివారం 13 సెప్టెంబర్ 2026


## బీసీల...ఆత్మగౌరవం పెంచేలా
# బాబు పాలన..!!



....రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత. ......ఆత్మగౌరవం పెంచేలా రక్షణ చట్టానికి మెరుగులు.

......స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతాం.

.....గొడ్డలి పార్టీ హయాంలో బీసీ రిజర్వేషన్ల కుదింపు.

.....2 ఏళ్ల కూటమి పాలనలో 90 శాతం హామీల అమలు.

...... చంద్రబాబు పాలనతో ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నాం.

....జగన్ లో స్థానిక ఎన్నికల ఓటమి భయం : మంత్రి సవిత.

......విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో బీసీ రక్షణ చట్టంపై అవగాహ సదస్సు.



**పుట్టపర్తి డెస్క్ (విజయవాడ) సెప్టెంబర్ 12 సీమ వార్త.**

బీసీల ఆత్మగౌరవం పెంచేలా సీఎం చంద్రబాబునాయుడు పాలిస్తున్నారని, ప్రజల్లోని కూటమి నాయకులు, కార్యకర్తలు గర్వంతో తలెత్తుకుని వెళుతున్నారని, రాబోయే స్థానిక ఎన్నికల్లో తమదే విజయమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ధీమా వ్యక్తంచేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించి తీరుతామని స్పష్టంచేశారు. జగన్ లో మరో ఓటమి భయం కనిపిస్తోందన్నారు. కోర్టుల్లో నిలబడేలా బీసీ రక్షణ చట్టాన్ని రూపొందిస్తున్నామన్నారు. విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో వివిధ బీసీ కార్పొరేషన్ చైర్మన్లతో శనివారం బీసీ రక్షణ చట్టంపై సమన్వయ సమావేశం నిర్వహించారు. - మిగతా3లో



## బంధువుపై గురిపెట్టి.... కత్తి దింపిన మాజీ మిల్ట్రీ ..!!

....బేకరీ నిర్వాహకుడిపై కత్తితో దాడి.

.....రిటైర్డ్ ఆర్మీ అధికారి అదుపులోకి.. కుటుంబ వ్యవహారమే కారణమని బాధితుడి వెల్లడి.



**నంబులపూలకుంట, సెప్టెంబర్ 12 (సీమవార్త):**

ఎన్.పి. కుంట మండల కేంద్రంలోని సాయిబాబా బేకరీ నిర్వాహకుడు లోకేశ్వర్ రెడ్డిపై అతని సమీప బంధువు రామాంజుల రెడ్డి కత్తితో దాడి చేసిన ఘటన శనివారం చోటుచేసుకుంది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.



అందిన వివరాల ప్రకారం.. అన్నమయ్య జిల్లా ఒడిసి లంకపల్లి గ్రామానికి చెందిన రామాంజుల రెడ్డి రిటైర్డ్ ఆర్మీ అధికారి. కుటుంబ వ్యవహారాలకు సంబంధించి లోకేశ్వర్ రెడ్డితో ఏర్పడిన వివాదం నేపథ్యంలో ఈ దాడి జరిగినట్లు తెలుస్తోంది. బేకరీ వద్దకు వచ్చిన రామాంజుల రెడ్డి అకస్మాత్తుగా లోకేశ్వర్ రెడ్డిపై కత్తితో దాడి చేసినట్లు సమాచారం.ఘటనను గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. సమాచారం అందుకున్న ఎన్.పి. కుంట ఎస్సై కృష్ణమూర్తి పోలీసు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని రామాంజుల రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఘటనకు సంబంధించి వివరాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు. కుటుంబ వ్యవహారంలో భాగంగానే తనపై దాడి జరిగిందని బాధితుడు లోకేశ్వర్ రెడ్డి పోలీసులకు తెలిపినట్లు సమాచారం. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, దాడికి దారితీసిన పరిస్థితులపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. కేసు నమోదు, తదుపరి చర్యలపై పోలీసుల నుంచి అధికారిక సమాచారం వెలువడాల్సి ఉంది.

## పండుగ, పర్యావరణం.. రెండు ముఖ్యమే..!!

....పండుగ ఎంత ముఖ్యమో.. పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యం

....వినాయక చవితి సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత

....మిడుతూరు హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో వెయ్యి మట్టి విగ్రహాల పంపిణీ

....వినాయక చవితి పూజల్లో మట్టి విగ్రహాలు మాత్రమే ఉండాలన్న సునీత

**అనంతపురం సెప్టెంబర్ 12 సీమ వార్త.**



మన సాంప్రదాయాల ప్రకారం పండుగలు ఎంత ముఖ్యమో.. జన జీవనానికి పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. వినాయక చవితి సందర్భంగా ఆమె పాపంపేటలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. టీడీపీ నేత మిడుతూరు హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పాపంపేట వాసులకు వెయ్యి వినాయక విగ్రహాలను అందజేస్తూ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. పర్యావరణం బాగుండాలన్న మంచి ఉద్దేశ్యంతో మిడుతూరు హరీష్ పాపంపేటలో వెయ్యి మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా అందజేయడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో మీ పరిసర ప్రాంతాల్లో మట్టి విగ్రహాలను పూజించేలా అవగాహన కల్పించాలన్నారు. అసలే నీటి వనరులు తక్కువగా ఉన్న మన జిల్లాలో ప్లాస్టర్ ఆఫ్ పారీస్ విగ్రహాలను నీటిలో వేయడం వలన తీవ్రమైన కాలుష్యం జరుగుతుందన్నారు. ఇది పర్యావరణానికి ఎంతో హాణి కలిగేలా చేస్తుందన్నారు. మన సంస్కృతి సాంప్రదాయం ప్రకారం మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేసి గరికతో పూజలు చేయాలన్నారు. ప్రజలంతా దీనిని గుర్తించాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు...

# భక్తిశ్రద్ధలకు ప్రతీక భాద్రపదం





-పూజలు, వ్రతాలతో ఆధ్యాత్మిక సందడి

**పులివెందుల సెప్టెంబర్ 12 (సీమ వార్త):** తెలుగు పంచాంగంలో భాద్రపద మాసానికి ప్రత్యేక స్థానం ఉంది. శ్రావణమాసం ముగిసిన అనంతరం వచ్చే భాద్రపదం ఆధ్యాత్మికత, భక్తిశ్రద్ధలు, పండుగలతో ప్రత్యేకతను సంతరించుకుంటుంది. ఈ మాసంలో దేవతలను కొలుస్తూ వివిధ వ్రతాలు, పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. భాద్రపద శుద్ధ చవితి రోజున జరుపుకునే వినాయక చవితి ఈ మాసంలోని ప్రధాన పర్వదినం. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడిని భక్తిశ్రద్ధలతో పూజించి.. కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ప్రజలు కోరుకుంటారు. ఇళ్లలోనే కాకుండా గ్రామాలు, పట్టణాల్లో వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించి సామూహికంగా పూజలు నిర్వహిస్తారు. భాద్రపద మాసంలో వచ్చే ఋషి పంచమికి కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. సప్తర్షులను పూజిస్తూ మహిళలు, భక్తులు వ్రతాలు ఆచరిస్తారు. అనంతరం వచ్చే వామన జయంతి, అనంత పద్మనాభ వ్రతం వంటి పర్వదినాలు ఈ మాసానికి మరింత ఆధ్యాత్మిక శోభను తీసుకొస్తాయి. ఈ మాసంలో పితృపక్షానికి కూడా ఎంతో ప్రాధాన్యత ఉంది. పితృదేవతలను స్మరించుకుంటూ వారి ఆత్మశాంతి కోసం తర్పణాలు, పిండప్రదానాలు, శ్రాద్ధకర్మలు నిర్వహిస్తారు. తమ పూర్వీకులను స్మరించుకోవడం ద్వారా కుటుంబ విలువలు, సంప్రదాయాలను భావితరాలకు అందించే అవకాశం లభిస్తుంది. భాద్రపద మాసం కేవలం పూజలు, వ్రతాలకే పరిమితం కాదు. వర్షాకాలం ముగింపు దశకు చేరుకునే ఈ సమయంలో ప్రకృతిలోనూ మార్పులు కనిపిస్తాయి. పల్లెల్లో పచ్చదనం పరుచుకోవడంతో పాటు రైతులు పంటలపై ఆశలు పెంచుకుంటారు. భక్తి, సంప్రదాయం, ప్రకృతి, కుటుంబ అనుబంధాలను మేళవించే భాద్రపద మాసం తెలుగు సంస్కృతిలో ప్రత్యేకమైన అధ్యాయం. ఏడాది పొడవునా వచ్చే పర్వదినాల్లో భాద్రపదానికి ఉన్న ప్రత్యేకత ప్రజల ఆచార వ్యవహారాల్లో నేటికీ సజీవంగా కనిపిస్తోంది.

# అబద్ధాల పుట్ట రాంగోపాల్ రెడ్డి....

-నారా లోకేష్ చంద్రబాబు డైరెక్షన్ లో స్క్రిప్ట్ చదవడం, అబద్ధాలు ఆడటమే పని

-డీఎస్సీలో మీకు అంటిన మరక వంద ఏళ్ళు అయినా పోదు

- లక్షలాదిమంది నిరుద్యోగుల జీవితాలను భ్రష్టు పట్టించిన ఘనత నారా లోకేష్ దే

-వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి సుంకర రవి కుమార్



**పులివెందుల సెప్టెంబర్ 12 (సీమ వార్త):** తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఒక అబద్ధాల పుట్టలా మారిపోయారు. కనీస విజ్ఞత, నోటి శుద్ధం లేకుండా, ఏది పడితే అది మాట్లాడటం ఆయన దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని యువజన విభాగం రాష్ట్ర నాయకులు సుంకర రవి ధ్వజమెత్తారు. ప్రతిపక్షాలపై బురద జల్లడమే లక్ష్యంగా పెట్టుకున్న రామగోపాల్ రెడ్డి, అసలు రాష్ట్రంలో నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయంపై ఎందుకు మాట్లాడటం లేదో సమాధానం చెప్పాలి. స్క్రిప్ట్ చదవడం మానేసి, నిజాలు మాట్లాడటం నేర్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు. డీఎస్సీ లో కూటమి ప్రభుత్వానికి అంటిన మరక వంద ఏళ్లయినా పోదు,రాష్ట్రంలో మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగ యువతను నట్టేట ముంచిన ఘనత ఈ కూటమి ప్రభుత్వానిదే. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ అంటూ ఆర్భాటం చేసి, నేడు కోర్టు కేసులు, వాయిదాల పేరుతో కాలయాపన చేస్తూ లక్షలాది మంది అభ్యర్థుల జీవితాలతో ఆడుకుంటున్నారు. డీఎస్సీ నిర్వహణలో ఈ ప్రభుత్వం ప్రదర్శిస్తున్న వైఫల్యం, నిరుద్యోగులకు చేసిన నారా లోకేష్ ద్రోహంచేశారు , రాష్ట్రంలో ఐటీ, యువజన సర్వీసుల శాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ పూర్తిగా విఫలమయ్యారు. ఎన్నికల ముందు యువతకు ఇచ్చిన "యువగళం" హామీలు ఏమయ్యాయి? "జాబ్ రావాలంటే బాబు రావాలి" అన్న నినాదం కాస్తా, నేడు "బాబు వచ్చాడు.. ఉన్న ఉద్యోగాలు ఊడాయి" అనేలా మారింది. ఏటా డిసెంబర్‌లో జాబ్ క్యాలెండర్ ఇస్తామన్న మాట ఏమైంది? నిరుద్యోగ భృతి హామీ ఎటు పోయింది? కొన్ని లక్షల మంది నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లి, వారి జీవితాలను భ్రష్టు పట్టించిన పూర్తి బాధ్యత నారా లోకేష్‌దే. పరిశ్రమలు తీసుకురావడంలో వైఫల్యం, ఉన్న ఉపాధి అవకాశాలను దెబ్బతీయడం ద్వారా యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేశారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల పక్షాన నిలబడి పోరాడుతుంది. ఇప్పటికైనా ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి తన నోటి దురుసుతనాన్ని అదుపులో పెట్టుకోవాలని, కూటమి ప్రభుత్వం తక్షణమే నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నాం. కార్యక్రమం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవదత్త రాజా నాయుడు, రమేష్ కుమార్ పాల్గొన్నారు.

## మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం

- టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి



**పులివెందుల సెప్టెంబర్ 12 ( సీమ వార్త):**వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రజలంతా మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి పిలుపునిచ్చారు. శనివారం పులివెందుల శ్రీరామ హాల్ రోడ్డులోని ఫిజియోథెరపీ సాయి క్లినిక్ సాయి ఆధ్వర్యంలో పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లత రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి మట్టి వినాయక విగ్రహాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గ పరిధిలో ప్రజల్లో పర్యావరణ అవగాహన కల్పించే లక్ష్యంతో వెయ్యికి పైగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు బీటెక్ రవి తెలిపారు. పీవోపీ, రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాల నిమజ్జనం వల్ల జలవనరులు కలుషితమవుతాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ఉపయోగించాలని కోరారు. అశ్లీల గీతాలు, రాజకీయ ప్రచార పాటలకు డీజే అనుమతులు ఇవ్వబోమని ఆయన స్పష్టం చేశారు. డీజేలను కేవలం భక్తి గీతాలు, ఆధ్యాత్మిక సంకీర్తనలకు మాత్రమే నిబంధనల మేరకు వినియోగించాలని సూచించారు. ప్రజలంతా శాంతిభద్రతలకు సహకరిస్తూ, భక్తి భావంతో, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించాలని బీటెక్ రవి కోరారు.

## వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**అమరాపురం సెప్టెంబర్ 12సీమవార్త** మండల పరిధిలోని కెంకెర గ్రామంలో శనివారం ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలను యాదవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలందరూ హారతి ఉత్సవాలతో శ్రీకృష్ణ అష్టమి వేడుకల సందర్భంగా డప్పు వాయిద్యాలతో మేళా తాళాలతో ఊరేగింపు నిర్వహించడం ఆనవాయితీగా నిర్వహిస్తున్నామని శ్రీకృష్ణ యువకులు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతి ఏటా శ్రీకృష్ణాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్టు పెద్ద ఎత్తున నిర్వహించి మూడు రోజులపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి చివరి రోజున పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఈ యాదవ యువకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గొల్ల హట్టి వీధిలో శ్రీకృష్ణ అష్టమి వేడుకల సందర్భంగా డీజే సౌండ్ సిస్టంతో మహిళలు యువకులు యువకులు కేరింతలతో వివిధ సాంస్కృత కార్యక్రమాలను నిర్వహించారని యాదవ కమిటీ సభ్యులు యువకులు, పెద్దలు తదితరులు పాల్గొని శ్రీకృష్ణ అష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు

## కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ జే వి రమణ



**ధర్మవరం సెప్టెంబర్ 12 సీమవార్త :** కామ్రేడ్ ఏచూరి సీతారాం ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లాలని ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ జే వి రమణ తెలిపారు. ఈ సందర్భంగా వారు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఘనంగా రెండవ వర్ధంతి కార్యక్రమం ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, భారత కమ్యూనిస్టు ఉద్యమంలో సీతారాం ఏచూరి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.విద్యార్థి ఉద్యమం నుంచి జాతీయ స్థాయి కమ్యూనిస్టు నాయకుడిగా ఎదిగిన సీతారాం ఏచూరి కార్మికులు, కర్షకులు, సామాన్య ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడారని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమన్నారు.దేశంలో మతతత్వ శక్తులు, ప్రజా వ్యతిరేక విధానాలు బలపడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో సీతారాం ఏచూరి చూపిన ఐక్యత, లౌకికవాదం, ప్రజా ఉద్యమాల మార్గంలో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని తెలిపారు కార్మికులు, రైతులు, చేనేత కార్మికులు, వ్యవసాయ కార్మికులు, విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్య ఉద్యమాలను బలోపేతం చేయడమే కామ్రేడ్ సీతారాం ఏచూరి కు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఎస్హెచ్ భాష, జె.వి. రమణ,నామాల నాగార్జున,ఎల్.ఆదినారాయణ ,అన్నం సూరి,సుధాకర్ పాల్గొన్నారు.

## కాలుష్య నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- పర్యావరణ పరిరక్షణ బాధ్యత మనదే

-డాక్టర్ సాయి కిషోర్ సేవలను అభినందించిన పోలీసు అధికారులు



**పులివెందుల సెప్టెంబర్ 12 (సీమ వార్త):**పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలను ఉపయోగించి పూజా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా కాలుష్య నివారణకు తమ వంతు సహకారం అందించాలని పులివెందుల డీఎస్పీ బి. మురళి నాయక్, అర్బన్ సీఐ పురుషోత్తమ రాజు, ట్రాఫిక్ సీఐ జి. ప్రసాద్ రావు, రూరల్ సీఐ శాంతి లాల్ పిలుపునిచ్చారు.శనివారం శ్రీరామ హాల్ రోడ్డులోని శ్రీ సాయి ఫిజియోథెరపీ సెంటర్ ఆధ్వర్యంలో డాక్టర్ సాయి కిషోర్ పోలీసు అధికారులను, సిబ్బందిని కలిసి మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు. పర్యావరణానికి హాని కలిగించే విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని డాక్టర్ సాయి కిషోర్ పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ క్రమంలో సుమారు 1,000 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణపై మంచి సందేశాన్ని అందించారని ప్రశంసించారు.మట్టి విగ్రహాలతో వినాయకుడిని పూజించడం వల్ల పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు కూడా మట్టి విగ్రహాలను వినియోగించి పర్యావరణ హితమైన వినాయక చవితి వేడుకలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మధుసూదన్ రెడ్డి, ఏఎస్సైలు, పోలీసు సిబ్బందితో పాటు నాయకులు కొంగనపల్లి శ్రీనివాసులు, ఆకుల ప్రసాద్ , బొల్లు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానం చేసిన షాకే నరసింహులు






**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 12 సీమవార్త :** పట్టణంలోని కేతిరెడ్డి కాలనీలో గల షాకే నరసింహులు (68 సంవత్సరాలు) మృతి చెందారు. సమాచారం అందుకున్న మానవతా సంస్థ చైర్మన్ తల్లం నారాయణమూర్తి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి నేత్రదానముకు అంగీకరింపజేశారు. తదుపరి అనంతపురం రెడ్ క్రాస్ సొసైటీ వారితో మాట్లాడి నేత్రాల స్వీకరణకు అంగీకారం పొందారు. . అనంతపురం ఐ టెక్నీషియన్ రాఘవేంద్ర రెండు నేత్రాలను సేకరించడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులకు సంస్క తరపున అభినందన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ ఉపాధ్యక్షులు మంజునాథ్, రవికుమార్, స్థానిక ప్రముఖ కంటి రిటైర్డ్ వైద్యులు సంకారపు నరసింహులు, ఆప్తాలమిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప పాల్గొన్నారు.

## ఆశ కారకర్త పోస్టుకు దరఖాస్తు చేసుకోండి...

**గాండ్లపెంట సెప్టెంబర్ 12 సీమ వార్త....** మండలంలోని మల మీదపల్లి స్వర్ణ గ్రామం, మల మీద పల్లి గ్రామంలో ఖాళీగా ఉన్న ఆశ కార్యకర్త పోస్టు భర్తీకి అర్హులైన మహిళ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని మండల ప్రభుత్వ వైద్యాధికారి మహేశ్వర మారుతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్ పోస్టుకు తప్పనిసరిగా మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, సంబంధిత గ్రామం లేదా వార్డులో నివసిస్తూ ఉండాలని, 25 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాలు వయసు కలిగి ఉండాలని, ప్రభుత్వం ఉద్దేశించిన విద్యార్హత కలిగి ఉండాలని అదేవిధంగా ప్రజలతో సత్సంబంధాలు కలిగిన స్థానిక మహిళలకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈనెల 15వ తారీకు నుంచి 19వ తారీకు వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో (ఎనూచీజ )కమిటీ ద్వారా ఎంపిక ప్రక్రియ నిర్వహించబడుతుందని,కమిటీ ఎంపిక చేసిన టాప్ 3 అభ్యర్థుల పేర్లను జిల్లా స్థాయికి పంపించి తుది ఎంపిక చేపడుతామని ఆయన తెలిపారు. అర్హత కలిగిన మహిళ అభ్యర్థులందరూ నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల్లో టిడిపి జెండా ఎగుర వేద్దాం

- టిడిపి నేతలు



**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 12 సీమవార్త :** ధర్మవరం పట్టణంలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో టిడిపి జెండాను ఎగురవేయాలని టిడిపి నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పదవ ట్రస్టర్ సమావేశంలో ఏపీ సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కమతంకాటా మయ్య, టిడిపి పట్టణ అధ్యక్షుడు పరిషత్ సుధాకర్ ఎర్రగుంట టిడిపి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో, నారా లోకేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో టిడిపి విజయం డంకా మోగించాలని పిలుపునిచ్చారు. ప్రతి టిడిపి నాయకుడు కార్యకర్త ప్రతి వార్డులలో కష్టపడి బాధ్యతగా పనిచేసి టిడిపి జెండాను ఎగురవేయాలని తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని వారు తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలియజేపాలని తెలిపారు. పట్టణంలోని వార్డు కౌన్సిలర్లుగా పోటీ చేసే వారి పేర్లను పరిటాల శ్రీరామ్ ఎంపిక చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి పురుషోత్తం గౌడ్ భీమనేని ప్రసాద్ నాయుడు తోపాటు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కీర్తిశేషులు భాస్కర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం - వీఆర్ రామిరెడ్డి



**తాడిపత్రి, సెప్టెంబర్ 12 సీమ వార్త :** కీర్తిశేషులు తోపుదుర్తి భాస్కర్ రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమం శనివారం తోపుదుర్తి స్వగ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వీఆర్ రామిరెడ్డి.. భాస్కర్ రెడ్డి సమాధికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భాస్కర్ రెడ్డి ప్రజల కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు

## అంగన్వాడీ కేంద్రానికి రానివ్వడం లేదంటూ ఆయా ఫిర్యాదు

--ఆరు నెలలుగా విధులకు దూరంగా ఉంచుతున్నారని ఆరోపణ

--వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్యను కలిసిన బాధితురాలు, ఎమ్మార్పీఎస్ నాయకులు




**కళాణదుర్గం, సెప్టెంబర్ 12 సీమవార్త** అంగన్వాడీ కేంద్రంలో ఆయాగా పనిచేస్తున్న తనను విధులకు రానివ్వకుండా అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ ఓ దళిత మహిళ ఫిర్యాదు చేశారు. కళ్యాణదుర్గం మండలం కొత్తూరు గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తూరుకు చెందిన ఏసన్న భార్య నిరీక్షణ గత ఐదేళ్లుగా అంగన్వాడీ కేంద్రంలో ఆయాగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అయితే గత ఆరు నెలలుగా కొందరు తనను కేంద్రానికి రానివ్వకుండా అడ్డుకోవడంతో పాటు, కేంద్రానికి తాళాలు వేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ సమస్యపై బాధితురాలు నిరీక్షణతో పాటు ఎమ్మార్పీఎస్, వైఎస్సార్‌సీపీ నాయకులు కళ్యాణదుర్గం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, మాజీ ఎంపీ తలారి రంగయ్యను కలిసి పరిస్థితిని వివరించారు. తనకు న్యాయం చేసి, విధుల్లో కొనసాగించేలా సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. బాధితురాలు చేసిన ఆరోపణలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను నిర్ధారించాలని, అంగన్వాడీ కేంద్రం సక్రమంగా పనిచేసేలా తగిన చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కళ్యాణదుర్గం నియోజకవర్గ అధ్యక్షుడు కుందుర్పి లక్ష్మణమూర్తి, సీనియర్ నాయకులు ఎల్లప్ప, హనుమంతరాయుడు, చంద్ర, చెర్లోపల్లి ప్రకాష్, ఏసన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి జిల్లా కేంద్రంలో పూలే, అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయాలి






రాష్ట్ర ప్రభుత్వంకు బహుజన ఉద్యోగుల న్యాయ భేరి డిమాండ్

**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 12 సీమవార్త :** ప్రతి జిల్లా కేంద్రంలో పూలే, అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వముకు బహుజన ఉద్యోగుల న్యాయభేరి సమావేశం పట్టణంలోని ఎన్జీవో హోం లో జిల్లా రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు నారాయణస్వామి, ముఖ్య అతిథులుగా వచ్చిన డాక్టర్ పోతుల నాగరాజు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు రాజ్యాంగ పరిరక్షణ కోసం పని చేయాలని, రిజర్వేషన్ల పరిరక్షణ కోసం ప్రభుత్వ రంగ సంస్థ లను కాపాడు కోవాలని, చట్ట సభ లలో బీసీ లకు 44 శాతమురిజర్వేషన్ల కోసం పార్లమెంట్ లో చట్టం చేయాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, టైమ్ స్కేల్ ఉద్యోగుల ను రెగ్యులర్ చేయాలని, ప్రయివేట్ కార్పొరేట్ ఉద్యోగాలలో రిజర్వేషన్ అమలు చేయాలని వారి డిమాండ్ చేశారు. న్యాయ వ్యవస్థ లో రిజర్వేషన్ అమలు చేయాలని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, ప్రభుత్వ రంగాలలో ఖాళీ గా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలని ప్రభుత్వం ను డిమాండ్ చేస్తూ, ఆంధ్రప్రదేశ్ లో ప్రతి జిల్లా కేంద్రంలో మహాత్మా జ్యోతి రావ్ పూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేయక పోతే రిజర్వేషన్ వర్గాల ఐక్యత కోసం ఈ విగ్రహాల ఏర్పాటు ఉపయోగ పడుతుంది అని ఆది ముందుగా సత్యసాయి జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేయడం జరుగుతుంది అని సభ తీర్మానం చేయడం జరిగిందన్నారు. అనంతరం బీసీ మహిళా అధ్యక్షురాలు సంకారపు జయ శ్రీ మాట్లాడుతూ మీ ఉద్యమానికి, మీ సమస్యల పరిష్కారానికి తన వంతు తప్పనిసరిగా మద్దతు ఇవ్వడంతో పాటు పరిష్కార దిశలో తాను ఎల్లప్పుడూ ముందంజలో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు నాగభూషణం, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ నారాయణ నాయక్, బీసీ మహిళ అధ్యక్షరాలు జయశ్రీ బిసి ఉద్యోగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా నాగరాజు విశ్వవిద్యాలయాల రాష్ట్ర కన్వీనర్ సి చింతన్న ఆర్ పి ఎస్ యువత అధ్యక్షులు పెరుగు శివకృష్ణ రాష్ట్ర నాయకులు జి శ్రీనివాసులు శ్రీరాములు, బాల రామ్మోహన్ ఆదినారాయణ, రామచంద్ర కమ్మన్న బి రమేష్ బాబు బాలు నాయక్ శ్రీనివాసులు కిష్టప్ప నాగేష్ మురళి బండారు మల్లికార్జున ఎం నరేష్ బాలాజీ నాయక్ అనంతపురం జిల్లా అధ్యక్షులు రాజా రమేష్, హరి, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ముసాయిదా బిసి రక్షణ బిల్లు 2026 పై మంత్రి సవితమ్మతో సమావేశం



**మడకశిర సెప్టెంబర్ 12 సీమ వార్త** బీసీ కార్పొరేషన్ చైర్మన్లు భేటీ శనివారం బీసీ భవన్, గొల్లపూడి, విజయవాడ నందు బిసి వర్గాల హక్కులు, సంక్షేమం, అభివృద్ధి కి మరింత చట్టబద్ధమైన రక్షణ కల్పించే దిశగా రూపొందిస్తున్న ముసాయిదా బీసీ రక్షణ బిల్లుపై కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు మంత్రి సవితమ్మ తో కలిసి బీసీ కార్పొరేషన్ల చైర్మన్లు పాల్గొని బిల్లుకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు బీసీ వర్గాలకు సామాజిక న్యాయం, విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యం వంటి రంగాలలో మరింత ప్రయోజనం కల్పించే అంశాలపై సమావేశంలో అభిప్రాయాలను వెల్లడించారు క్షేత్రస్థాయిలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిగణంలోకి తీసుకొని భవిష్యత్తులో వారికి మరింత భరోసా కల్పించే విధంగా ముసాయిదా బిల్లు ఉండాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ బిసి లకు రక్షణ చట్టాన్ని తీసుకొస్తూ బీసీలకు అండగా నిలుస్తున్న గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్ర నారా చంద్రబాబునాయుడు కి, ఐటి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కి, కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ, మా కార్పొరేషన్ కు డైరెక్టర్లను నియమించాలని , అలాగే నిధులు ఇవ్వాలని వినతిపత్రం అందించారు.

## హ్యూమన్ రైట్స్ గ్లోబల్ మిషన్ సభ్యులకు ఐడీ కార్డుల పంపిణీ



**తాడిపత్రి, సెప్టెంబర్ 12 సీమ వార్త :** హ్యూమన్ రైట్స్ గ్లోబల్ మిషన్ సొసైటీ ఫౌండర్ అండ్ చైర్మన్ కాకర్ల సరస్వతి ఆధ్వర్యంలో శనివారం సంస్థ సభ్యులకు ఐడీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాకర్ల సరస్వతి మాట్లాడుతూ.. హ్యూమన్ రైట్స్ గ్లోబల్ మిషన్ సొసైటీ స్థాపించిన అనతి కాలంలోనే అనేక ప్రజా సమస్యలను పరిష్కరించామని, భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి ఒక్కరికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గుత్తా భాస్కర నాయుడు మాట్లాడుతూ.. గత కొద్ది సంవత్సరాలుగా రైతు, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నానని, భవిష్యత్తులో ఈ సంస్థ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ సంస్థ కుల, మత, రాజకీయాలకు అతీతంగా పనిచేస్తుందని, మానవ హక్కుల పరిరక్షణ, మహిళలు, పిల్లలు, వృద్ధుల హక్కులపై అవగాహన, రక్తదానం, ఆరోగ్య శిబిరాలు వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జనరల్ సెక్రెటరీ కరుణ కుమార్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ నాగబాబు, స్టేట్ అడ్వకేట్ ఫరీదా, మంగపట్నం శ్రీనివాస్, హనీఫ్, శ్రీకాంత్, విజయ్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## 4కోట్ల 23 లక్షల రూపాయలతో బి టి రోడ్డు కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్ సెప్టెంబర్ 12 సీమా వార్త** గుంతకల్లు ఆలూరు రోడ్డు నుండి బంటనహాల్ వరకు 4కోట్ల 23 లక్షల రూపాయలతో బి టి రోడ్డు భూమి పూజ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఈరోజు గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ మరియు ఎమ్మెల్యే సోదరుడు గుంతకల్ మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా గుంతకల్లు అల్లూరు నుండి బంటనహాల్ వరకు 4 కోట్ల 23 లక్షల రూపాయలతో బీటి రోడ్డుకు భూమి పూజ నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అని అదేవిధంగా నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టామని ఇకముందు కూడా చేపట్టి విజయవంతంగా పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మండల మరియు పట్టణ కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లేపాక్షి వీరభద్ర స్వామిని దర్శించు కున్న హైకోర్టు న్యాయమూర్తి





**లేపాక్షి సెప్టెంబర్ 12 సీమ వార్త :** లేపాక్షి లేపాక్షి మండల కేంద్రంలో వెలిసిన శ్రీ వీరభద్ర స్వామి ఆలయాన్ని శనివారం రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తి నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు సందర్శించారు. హైకోర్టు న్యాయమూర్తి రాక సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఆపై స్వామి అమ్మవార్ల ప్రత్యేక పూజా కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. పూజలు ముగిసిన అనంతరం న్యాయమూర్తికి ఆలయ అర్చకులు, కమిటీ చైర్మన్ పరిగి వేణుగోపాల్ రావు తీర్థ ప్రసాదాలను అందజేశారు. న్యాయమూర్తికి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో కార్య కార్య నిర్వహణ అధికారి ఎంహెచ్ నరసింహమూర్తి, డిప్యూటీ తాసిల్దార్ కుమార్ స్వామి రెడ్డి, నరేంద్ర వీఆర్వో రాజేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు

ఆదివారం 13 సెప్టెంబర్ 2026
సీమ వార్త

# బహుదా నదిలో ఆగని ఇసుక అక్రమ రవాణా

**అడుగంటుతున్న బహుదా నది జలాలు**

**ప్రతిరోజూ పెద్దఎత్తున ఇసుక తరలింపు.. ప్రజలలో తాగునీటి సమస్యపై ఆందోళన**



**టి సుండుపల్లి సెప్టెంబర్ 12సీమ వార్త** మండల పరిధిలోని బహుదా నదిలో ఇసుక అక్రమ రవాణా కొనసాగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నది పరివాహక ప్రాంతాల నుంచి నిబంధనలకు విరుద్ధంగా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజూ సుమారు 20 నుంచి 30 ట్రాక్టర్ల వరకు ఇసుకను తరలిస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఇక్కడ నుండి రాయచోటి--పీలేరు నూతన కాలువ పరిసర ప్రాంతాలకు కూడా ఇసుక తరలింపు జరుగుతున్నట్లు వారు చెబుతున్నారు. నదిలో పెద్దఎత్తున ఇసుకను తరలించడం వల్ల నదీ సహజ ప్రవాహానికి, భూగర్భ జలాల పరిస్థితికి ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

**రైతుల్లో పెరుగుతున్న ఆందోళన**

బహుదా నదిని ఆనుకుని ఉన్న గ్రామాల్లో వ్యవసాయంపై ఆధారపడుతున్న రైతులకు నీటి లభ్యత ఇప్పటికే సమస్యగా మారిందని స్థానికులు చెబుతున్నారు. నదిలో నీటి ప్రవాహం తగ్గిపోవడంతో పాటు కొన్ని ప్రాంతాల్లో నది పరివాహక ప్రాంతాలు ఎండిపోయినట్లు కనిపిస్తున్నాయని తెలిపారు. ఇసుక తవ్వకాలు ఇదే విధంగా కొనసాగితే రానున్న రోజుల్లో భూగర్భ జలాలు మరింత తగ్గిపోయి వ్యవసాయంతో పాటు తాగునీటికి కూడా ఇబ్బందులు ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల పర్యవేక్షణ అవసరం**

బహుదా నదిలో జరుగుతున్న ఇసుక తవ్వకాలు, రవాణాపై సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించి, అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయాన్ని తనిఖీ చేయాలని ప్రజలు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తున్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రకృతి వనరుల పరిరక్షణతో పాటు భవిష్యత్‌లో తాగునీరు, వ్యవసాయానికి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, మైనింగ్, పోలీసు అధికారులు సమన్వయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి బహుదా నదిలో అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎమ్మెల్యే ఎంఎస్ రాజు చేసిన అభివృద్ధిపై మడకశిర నడిబొడ్డున చర్చకు సిద్ధమా



ఈరలక్కప్పా... నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు మడకశిర సెప్టెంబర్ 12 సీమ వార్త మడకశిర నియోజకవర్గం అభివృద్ధిపై నడిరోడ్డున చర్చకు సిద్ధమా ఈరలక్కప్ప అని నియోజకవర్గ పరిధిలోని రొళ్ళ మండల్ టిడిపి నాయకులు వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రొల్ల మండలం సింగల్ విండో అధ్యక్షులు దాసి రెడ్డి, ఏపీఐఐసీ స్టేట్ డైరెక్టర్ రొల్ల కొండ రామకృష్ణ, రోళ్ళ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షు జీకే ఈరన్న మాట్లాడుతూ ఎక్కడ నీ సమన్వయకర్త పోస్టు ఊడుతుందోనని భయపడి, మా శాసనసభ్యులపై అసత్య ప్రచారాలు చేయడం మంచి పద్ధతి కాదు. వెంటనే ఈ దుష్ప్రచారాలను మానుకోవాలి. ఈరలక్కప్పా... నీకు సూటిగా పది ప్రశ్నలు సంధిస్తున్నాం:గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో మీ ప్రజాప్రతినిధి చేసిన అవినీతిని మడకశిర నడిబొడ్డున ఆధారాలతో సహా నిరూపిస్తాం. నీవు చర్చకు సిద్ధమా? గత వైసీపీ ప్రభుత్వంలో రైతులు వ్యవసాయ బోర్లు వేయించుకోవాలంటే, మీ నాయకుడు దళారులను పెట్టి డబ్బులు వసూలు చేసింది నిజం కాదా? దీనిపై చర్చకు సిద్ధమా? గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందకుండా మీ ప్రజాప్రతినిధి కాజేసింది నిజం కాదా? దీనిపై చర్చకు సిద్ధమా? మీ ప్రభుత్వంలో మీ ప్రజాప్రతినిధి ఒక మాజీ మంత్రి భూమిని ఆక్రమించి, 'వన్ బి' చేయించుకున్నది నిజమా కాదా? నీవు చర్చకు సిద్ధమా? గతంలో అంగన్‌వాడీ కార్యకర్తల నియామకాల్లో ప్రతి పోస్టుకు ?5 లక్షల నుండి ?10 లక్షల వరకు వసూలు చేసింది నిజం కాదా? ఆధారాలతో సహా నిరూపించడానికి మేము సిద్ధం... నీవు చర్చకు సిద్ధమా? గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులకు పదవులు ఇవ్వాలన్నా, పదవిని బట్టి డబ్బులు వసూలు చేసింది మీ ప్రజాప్రతినిధి కాదా? శ్రీరామిరెడ్డి తాగునీటి పథకంలో ఫేక్ కార్మికుల (బినామీల) పేర్లు పెట్టి, మీ దళారుల అకౌంట్లలో డబ్బులు వేయించింది నిజమా కాదా? లక్కప్పా... చర్చకు సిద్ధమా? మీ ప్రభుత్వ హయాంలో ప్రతి ఉద్యోగానికి ఒక రేటు నిర్ణయించి డబ్బులు వసూలు చేసింది మీ ప్రజాప్రతినిధి కాదా? గత ప్రభుత్వంలో వచ్చిన నిధులను ప్రజలకు ఖర్చు చేయకుండా వెనక్కి పంపించింది మీ ప్రజాప్రతినిధి కాదా? మా కూటమి ప్రభుత్వంలో సీసీ రోడ్లు, తాగునీటి బోర్లు, రైతులకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, ఎస్సీ/ఎస్టీ/బీసీలకు స్మశానవాటికలు ఏర్పాటు చేశాం. తాగునీటి సమస్య తలెత్తకుండా ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు గారి ఆధ్వర్యంలో 10 వాటర్ ట్యాంకులను అందుబాటులోకి తెచ్చాం. మేము చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధంగా ఉన్నాం. గతంలో మీ ప్రజాప్రతినిధి చేసిన అవినీతి సొమ్మును ప్రజలకు తిరిగి ఇప్పించగలవా? నీవు చర్చకు సిద్ధమా? మడకశిర నియోజకవర్గంలో తాగునీటి సమస్య ఎక్కడ వచ్చినా తక్షణమే స్పందించి, 24 గంటల్లో ప్రజలకు నీరు అందిస్తున్నాం. మీ సమన్వయకర్త పోస్టు పోతుందనే భయంతో మా ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు పై నోటికొచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోము, సహించబోములి . నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే బాగుంటుందని హెచ్చరిస్తున్నాం. మేము చేసిన అభివృద్ధి పనుల ఆధారాలతో వస్తాం. మీరు గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధి ఏంటో తీసికెరండి. మడకశిర పట్టణ నడిబొడ్డున మీరు ఎక్కడకి రమ్మన్నా వచ్చి చర్చించడానికి మేము సిద్ధం ఉన్నామని సవాల్ విసిరారు.

# వైకాపా పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తా

**వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీగా**

**బి. మల్లికార్జునరెడ్డి నియామకం**



**వేంపల్లె(చక్రాయపేట ), సెప్టెంబర్ 12, సీమవార్త :** చక్రాయపేట మండలం అద్దాలమర్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్‌సీపీ) రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీగా తనకు బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి బి. మల్లికార్జున రెడ్డి శనివారం నియామకం అయ్యారు. ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన గౌరవ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, గౌరవ పార్లమెంట్ సభ్యులు వై.ఎస్. అవినాష్ రెడ్డి, తన రాజకీయ గురువు వై.ఎస్. భాస్కర్ రెడ్డిలకు హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. 2011 నుంచి పార్టీ కోసం నిబద్ధతతో.. దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి మరణానంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిన తర్వాత, 2011లో వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి బైఎలక్షన్ సమయంలో తన రాజకీయ గురువు వై.ఎస్. భాస్కర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరినట్లు మల్లికార్జున రెడ్డి తెలిపారు. అప్పటి నుంచి నేటి వరకు పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా తనకు అప్పగించిన ప్రతి బాధ్యతను కష్టపడి, నిబద్ధతతో నిర్వహిస్తూ వస్తున్నానని పేర్కొన్నారు. పార్టీ కోసం, నాయకత్వం కోసం నిరంతరం పనిచేస్తూ వస్తున్నానని తెలిపారు. వై.ఎస్. కుటుంబానికి రుణపడి ఉంటూ.. తనపై నమ్మకం ఉంచి వివిధ బాధ్యతలు అప్పగిస్తున్న వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, వై.ఎస్. అవినాష్ రెడ్డి, వై.ఎస్. భాస్కర్ రెడ్డిలకు, అలాగే వై.ఎస్. కుటుంబానికి ఎప్పటికీ రుణపడి ఉంటానని మల్లికార్జున రెడ్డి అన్నారు. తాజాగా అప్పగించిన రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని.. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు.

## చప్పిడి మహేష్ నాయుడుకు ఘన సత్కారం



**టి సుండుపల్లి సెప్టెంబర్ 12సీమ వార్త** సుండుపల్లి మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నాయకులు చప్పిడి మహేష్ నాయుడును మాడితాడు గ్రామపంచాయతీ, రెడ్డిగారిపల్లికి చెందిన టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చప్పిడి మహేష్ నాయుడుకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ కార్యక్రమంలో మడితాడు యూనియన్ భాష, సుబ్బరాయుడు,రవికుమార్,సంజయ్ రాయల్, నాగార్జున, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

## ప్రసన్న వెంకటేశ్వర స్వామికి పూజలు



**టి సుండుపల్లి సెప్టెంబర్ 12సీమ వార్త** మండల పరిధిలోని ఎన్‌జేఆర్ కాలనీ ఆరోగ్యపురంలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహి ంచారు.ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం నిర్వహించి, పూలతో ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం దీప, ధూప, నైవేద్యాలను సమర్పించి మహా హారతి ఇచ్చారు. ఆలయంలో కొలువై ఉన్న మహాగణపతి స్వామి, గరుడ స్వామి, అభయహస్త ఆంజనేయస్వామి, తులసీమాత అమ్మవార్లకు కూడా ప్రత్యేక పూజలు నిర్వహించి, పూల అలంకరణ, దీప ధూప నైవేద్యాలు సమర్పించారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. భక్తుల గోత్రనామాలను సంకల్పంగా స్వీకరించి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## అందరికి అందుబాటలో మట్టి వినాయక బొమ్మలు.. ..



**తనకల్లు,సెప్టెంబర్ 12 సీమ వార్త న్యూస్....** తనకల్లు మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ అమడగూరు రోడ్డు కూడలిలో మరియు గీత ప్యాన్సీ స్టోర్ వద్ద సీత క శ్రీనాథ్ ( బండి మీద )అంగడిలో మట్టి వినాయకుల బొమ్మలు అందుబాటులో ఉన్నాయి. ఈ సందర్భంగా సీతక శ్రీనాథ్ మాట్లాడుతూ వాతావరణ కాలుశ్యాన్ని తగ్గించాలనే ఉద్దేశం తో ఈ వినాయక చవితికి మట్టి వినాయక బొమ్మలు అమ్మడం జరుగుతుందన్నారు. ఆరు ఇంచిలనుండి మూడు అడుగులు బొమ్మలు మా అంగడి లో ఉన్నాయన్నారు. సరాసమైన ధరలకు లభించును అని ఆయన అన్నారు. కావున ఈ సువర్ణ అవకశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవల్లన్నారు.

## భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి సిఐ నాగేంద్ర....

**లిఉత్సవాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు ఎస్సై సుమతి**

**గాండ్లపెంట సెప్టెంబర్ 12 సీమ వార్త.....**వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని కదిరి సి ఐ నాగేంద్ర మరియు ఎస్ఐ సుమతి శనివారం గణేష్ మండపాల నిర్వాహకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో పాటు ప్రశాంతంగా సురక్షితంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. మండపాల వద్ద విద్యుత్ భద్రత, అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా డీజే లు, సౌండ్ సిస్టం లను సంబంధిత అనుమతులకు లోబడి శబ్ద కాలుష్య నిబంధన మేరకు వినియోగించాలని స్పష్టం చేశారు. సాయంత్రం 6 గంటల తర్వాత డీజేలు ,లౌడ్ స్పీకర్లను వినియోగించరాదని సూచించారు. గణేష్ ఊరేగింపు, నిమజ్జన సమయంలో పోలీసులు సూచించిన మార్గము సమయం తప్పనిసరిగా పాటించాలని కోరారు. విగ్రహాలను తరలించే వాహనాలను సురక్షితంగా ఏర్పాటు చేసుకోవాలని నిర్లక్ష్యంగా అతివేగంగా వాహనాలు నడపకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. ఊరేగింపులో మద్యం సేవించడం ప్రమాదకర వస్తువులు తీసుకెళ్లడం ఇతరుల మనోభావాలను దెబ్బతీసే పాటలు, నినాదాలు లేకుండా శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో జరపాలని నిర్వాహకులకు స్పష్టం చేశారు. ఫోటో..... గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న సిఐ నాగేంద్ర ,ఎస్ఐ సుమతి...



ఆదివారం 13 సెప్టెంబర్ 2026
సీమ వార్త తెలుగు దినపత్రిక

# బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ





**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 12 సీమవార్త :** భారతీయ జనతా పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్ , జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్ కుమార్ , ధర్మవరం పట్టణంలోని 28వ వార్డు ఇన్‌చార్జి, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు మహేష్ ప్రజాపతి వార్డులోని ఎల్-1, ఎల్-2, ఎల్-3 ప్రాంతాల్లో వినాయక చవితి సందర్భంగా ప్రజలకు ప్రతి ఇంటికీ మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా "ప్లాస్టఫ్ పారిస్ వద్దు -- మట్టి వినాయకులే ముద్దు"అనే నినాదంతో ప్రజలకు అవగాహన కల్పించారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా సహజమైన మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించాలని ప్రజలకు సూచించారు. మట్టి వినాయక విగ్రహాల నిమజ్జనం వల్ల నీటి వనరులకు కాలుష్యం తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణహితమైన మట్టి వినాయకులను ప్రతిష్టించి, భక్తితో పూజించడంతో పాటు ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "భక్తితో వినాయకుడిని పూజిద్దాం... బాధ్యతతో ప్రకృతిని కాపాడుదాం!" అనే సందేశంతో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా పట్టణ ఉపాధ్యక్షులు బూర్గుల వరప్రసాద్ రెడ్డి, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం, కిసాన్ మోర్చా ఐటీ సెల్ రాజశేఖర్, బీజేపీ సీనియర్ నాయకులు కాకి రామకృష్ణ, ఈశ్వర్,వార్డు నాయకులు, బీజేపీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బోర్లలో నీరు లేక ఎండుతున్న వక్క తమలపాకు తోటలు





**వందలాది బోర్లు వేసిన చుక్క నీరు పడని వైనం**

**ఆత్మహత్యలే శరణ్యమంటున్నా రైతులు**

**అమరాపురం సెప్టెంబర్ 12 సీమవార్త** మడకశిర నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో ఈ ప్రాంత రైతులు వేరుశనగ మరియు అంతర పంటలైన కందులు మొక్కజొన్న వంటి వర్షాధార పంటల సాగుపై ఆధారపడి జీవిస్తున్నారు. ముఖ్యంగా గత రెండు నెలల క్రితం వచ్చిన అరకొర వర్షానికి ఈ ప్రాంత రైతులు వేరుశనగ విత్తనాలను విత్తినారు. ఈ ప్రాంతంలో అత్యధికంగా పెద్ద పూసల, చిన్న పూసల లో వేరుశనగ విత్తనాలు సాగు చేసి వర్షం వస్తుందిలే! అనే భరోసాతో సాగు చేసినా కూడా ఏలినో ప్రభావం కారణంగా భూమిపై చినుకు పడకపోవడంతో రైతులు సాగు చేసిన పంటలు కళ్లెదట ఎండిపోవడం చూసి జీర్ణించుకోలేని పరిస్థితి రైతుల్లో నెలకొంది. అదేవిధంగా రైతులు ప్రత్యేకంగా బోర్లు వేసుకొని దీర్ఘకాలిక పంటలైన వక్క తమలపాకు తోటలను సాగు చేయడానికి ఆసక్తి కనబరిచారు. అయితే వర్షాలు రాక భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతుల బోర్లలో నీరు రాక ఎండిపోవడంతో కోనసీమను తలపించే తోటలు కళ్ళు ఎదుటే ఎండిపోవడాన్ని రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. నియోజకవర్గంలోని మడకశిర ,అమరాపురం, గుడిబండ, ఆగలి, రొల్ల తదితర మండలాల్లో రైతులు లక్షలాది రూపాయలు వెచ్చించి బోర్లు వేసి తోటలను పెంచి పోషించి నేడు ఎండిపోవడం చూసి ఎలాగైనా రక్షించుకోవాలనే ఉద్దేశంతో అప్పులు చెప్పులు చేసి బోర్లు వేసిన నీరు పడక ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేర్కొంటున్నారు. అమరాపురం మండల పరిధిలోని కనకనపల్లి ఆలదపల్లి గ్రామాలలో గత ఆరు నెలల నుండి వందలాది బోర్లు వేసి చుక్క నీరు పడక రైతులు వలసలే శరణ్యమనే పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. అనావృష్టి కారణంగా పశువులకు గొర్రెలు మేకలకు మూగజీవాలకు మేతలేక, అడవుల్లో కనీసం త్రాగడానికి నీళ్లు కూడా దొరకని పరిస్థితి నేడు నెలకొన్నది. సాగు చేసిన వేరుశనగ పంటలు ఎండిపోతుండడంతో చేసేదేమీ లేక గొర్రెలను పశువులకు మేతలకు వదిలే పరిస్థితి నెలకొన్నది. ఈ సందర్భంగా ఈ ప్రాంత రైతులను పలకరిస్తే గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు మడకశిర నియోజకవర్గానికి హంద్రీనీవా ద్వారా మూడు చెరువులకు సాగునీరును గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి తీసుకొని వచ్చారని, ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉన్నందున మడకశిర నియోజకవర్గం లోని రైతులను ఆదుకోవడానికి చెరువులకు సాగునీరు అందించి ఆదుకోవాలని యువరైతు మండల క్లస్టర్ కో కన్వీనర్ కనకనపల్లి మంజు తారక్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు మరియు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు విన్నవించారు. ముఖ్యంగా ప్రస్తుత రైతుల పరిస్థితులను జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్ర నరసింహ వివరిస్తూ కోనసీమ లాంటి అమరాపురం మండలంలో నేడు తోటలు ఏలినో ప్రభావం ద్వారా ఏంటి పోతున్నట్లు రైతులు వాటిని రక్షించుకోవడానికి బోర్లు వేసిన ఫలితం లేకపోతున్నదని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని రైతులను ఆదుకోవడానికి గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెరువులకు సాగునీరు తీసుకువచ్చారని, నేడు కూడా గొల్లపల్లి రిజర్వాయర్ నుండి మడకశిర నియోజకవర్గంలోని అన్ని చెరువులకు పూర్తిస్థాయిలో సాగునీరు హంద్రీనీవా ద్వారా అందించడానికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో పోలవరం ఎడమ కాలువ పట్టిసీమ వంటి అనేక ప్రాజెక్టులను నిర్మించి రైతులను ఆదుకున్న చంద్రబాబు నాయుడు మడకశిర నియోజకవర్గం రైతులను ఆదుకోవడానికి బైపాస్ కెనాల్ ను ఏర్పాటుచేసి గొల్లపల్లి నుండి సాగునీరు అందించడానికి కృషి చేయాలని ఆయన విన్నవించారు.

# గంగమ్మ దేవాలయం వద్ద ఘనంగా కోలాట గజ్జల పూజ మహోత్సవం.......



**నంబులపూలకుంట, సెప్టెంబర్ 12 (సీమవార్త):** మండల కేంద్రంలోని నల్లగంగమ్మ దేవాలయం వద్ద శనివారం కోలాట కళాకారుల ఆధ్వర్యంలో గజ్జల పూజ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కోలాట గురువు శబరి గిరీష్ ఆధ్వర్యంలోని శిశు బృందం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గజ్జల పూజ అనంతరం చిన్నారుల కోలాట బృందం సంప్రదాయ వేషధారణలో ఆకట్టుకునే రీతిలో కోలాట ప్రదర్శన నిర్వహించింది. భక్తిరసం, జానపద కథాంశాలతో కూడిన పాటలు ఆలపిస్తూ, కోలాట కర్రలతో తాళబద్ధంగా అడుగులు వేస్తూ వృత్తాకారంలో తిరుగుతూ చేసిన ప్రదర్శన స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. కోలాటం మన గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే అత్యంత ప్రాచీనమైన, ప్రసిద్ధ జానపద కళారూపాల్లో ఒకటని నిర్వాహకులు తెలిపారు. నేటి తరం చిన్నారులకు సంప్రదాయ కళలపై ఆసక్తి పెంపొందించడం తో పాటు, మన పూర్వీకుల నుంచి వస్తున్న జానపద కళలను పరిరక్షించాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శబరి గిరీష్ శిశు బృందం సభ్యులు సమన్వయంతో చేసిన కోలాట ప్రదర్శనకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. చిన్నారుల ప్రతిభను పలువురు అభినందించారు. గంగమ్మ దేవాలయం పరిసరాలు కోలాట పాటలు, గజ్జల సవ్వడితో సందడిగా మారాయి. ఈ కార్యక్రమంలో మండల ప్రజలు, స్థానిక నాయకులు, కళాకారులు, భక్తులు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొని కోలాట ప్రదర్శనను తిలకించారు.

## రెండు దూడలకు జన్మనిచ్చిన ఆవు



**నల్లమాడ:సెప్టెంబర్12(సీమ వార్త):** మండల పరిధిలోని చిర్లగోర్లపల్లి గ్రామానికి చెందిన సి. రమణయ్య అనే పాడి రైతు ఆవు మూడవ ఈతలో రెండు దూడలకు జన్మనిచ్చింది.తన ఆవు రెండు దూడలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నాయన్నారు .అందులో ఒకటి ఆడ కాగా,మరొకటి మగ దూడను ఆవు జన్మను ఇవ్వడంతో రైతు రమణయ్య తోపాటు ఆ కుటుంబ సభ్యులు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇదే ఆవు గతంలో ఒకటి ఆడ,మరొకటి మగ దూడను కూడా జన్మనిచ్చిందన్నారు. ఇప్పుడు కవల దూడలను జన్మనివ్వడంతో ఆవుకి గాని,దూడలకు గాని ఎలాంటి హాని కలుగ లేదని రైతు తెలిపారు.ఈ విషయం గ్రామంలో ప్రజలకు తెలియడంతో తరలివచ్చి వాటిని ఆసక్తిగా తిలకించారు.

## ఒక్కలిగా కార్పోరేషన్ కు నిధులు మంజూరు చేయాలని బీసీ శాఖ మంత్రి సవితమ్మకు వినతి



**మడకశిర 12 సీమ వార్త** బీసీ సాధికారిక వక్కలిక కార్పొరేషన్కు నిధులు మంజూరు చేయాలని బీసీ శాఖ మంత్రి సవితమ్మను ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ కోరారు శనివారం అమరావతి (విజయవాడ)లో వెనకబడిన తరగతి సంక్షేమ శాఖ మంత్రి , సవితమ్మ అధ్యక్షతన జరిగిన బీసీ రక్షణ బిల్లు ముసాయిదా-2026 పై కార్పొరేషన్ చైర్ పర్సన్లతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. మంత్రి అధ్యక్షతన జరిగిన ఈ బీసీ రక్షణ చట్టం 2026 పైన చైర్మన్ ల అభిప్రాయాలను తీసుకొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కుంచిటిగ వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్. లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వెనుకబడిన కుంచిటిగ వక్కలిగా కార్పొరేషన్ కు నిధులు మంజూరు చేయాలని అదేవిదంగా కార్పొరేషన్ బోర్డ్ డైరెక్టర్లను నియమించాలని మంత్రి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## ఎమ్మెల్యే ఎంఎస్ రాజు చేసిన అభివృద్ధిపై మడకశిర నడిబొడ్డున చర్చకు సిద్ధమా

**ఈరలక్కప్పా... నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు!**

**ఎక్కడ నీ సమన్వయకర్త పోస్టు ఊడుతుందోనని భయపడి, మా శాసనసభ్యులపై అసత్య ప్రచారాలు చేయడం మానుకో. కుం చిటి వక్కలుగా రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్**



**మడకశిర సెప్టెంబర్ 12 సీమ వార్త మడకశిర** ఎమ్మెల్యే ఎంఎస్ రాజు చేసిన అభివృద్ధి పనులపై చర్చకు సిద్ధమా అని నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఈర లక్కప్పకు రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ సవాల్ విసిరారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పై దుష్ప్రచారాలను దుష్ప్రచారాలను మానుకోవాలి. ఈరలక్కప్పా... నీకు సూటిగా పది ప్రశ్నలు సంధిస్తున్నాం: గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో మీ ప్రజాప్రతినిధి చేసిన అవినీతిని మడకశిర నడిబొడ్డున ఆధారాలతో సహా నిరూపిస్తాం. నీవు చర్చకు సిద్ధమా? గత వైసీపీ ప్రభుత్వంలో రైతులు వ్యవసాయ బోర్లు వేయించుకోవాలంటే, మీ నాయకుడు దళారులను పెట్టి డబ్బులు వసూలు చేసింది నిజం కాదా? దీనిపై చర్చకు సిద్ధమా?గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందకుండా మీ ప్రజాప్రతినిధి కాజేసింది నిజం కాదా? దీనిపై చర్చకు సిద్ధమా?మీ ప్రభుత్వంలో మీ ప్రజాప్రతినిధి ఒక మాజీ మంత్రి భూమిని ఆక్రమించి, 'వన్ బి' చేయించుకున్నది నిజమా కాదా? నీవు చర్చకు సిద్ధమా? గతంలో అంగన్‌వాడీ కార్యకర్తల నియామకాల్లో ప్రతి పోస్టుకు రూ5 లక్షల నుండి రూ10 లక్షల వరకు వసూలు చేసింది నిజం కాదా? ఆధారాలతో సహా నిరూపించడానికి మేము సిద్ధం... నీవు సిద్ధమా అని సవాల్ విసిరారు. సమన్వయకర్త పోస్టు ఎక్కడ ఊడిపోతుందోనని లేనిపోని అవాకలు చవాకలు తేలిస్తే ఇక్కడ ఎవరు ఊరుకునేది లేదని మరొక్కసారి ఈ విధమైన చౌకబారు ఆరోపణలు చేస్తే తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ హెచ్చరించారు.

## వినాయక విగ్రహాలు పంపిణీ.



**పెనుకొండ సెప్టెంబర్ 12 సీమ వార్త.** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలో శనివారం అమ్మవారి శాలలో వినాయక విగ్రహాలు మరియు పూజా విధాన పుస్తక పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు రాజేష్ ఆదేశాల మేరకు, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు శబరీష్ ఆధ్వర్యంలో, జిల్లా కమిటీ సభ్యులు మరియు పెనుకొండ ఆర్యవైశ్య సంఘం వారి సహకారంతో అందజేశారు. కార్యక్రమంలో పెనుకొండ ఆర్యవైశ్య సంఘు అధ్యక్షులు యాడికి నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ కాళంగి మోహన్ కృష్ణ, జిల్లా నాయకులు మైలవరం సూర్యనారాయణ, గూడూరు పార్థసారథి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఆదివారం 13 సెప్టెంబర్ 2026

సీమ వార్త

## రూరల్ పోలీసుల చొరవ

## రాజీ మార్గంలో 61 కేసుల పరిష్కారం

**తాడిపత్రి, సెప్టెంబర్ 12 సీమా వార్త:** తాడిపత్రి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన 61 రాజీకి వీలున్న కేసులను మెగా లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించారు. శనివారం నిర్వహించిన మెగా లోక్ అదాలత్ లో భార్యాభర్తల మధ్య వివాదాలు, చిన్నచిన్న గొడవలు, ఇసుక అక్రమ రవాణాకు సంబంధించిన కేసులతో సహా 61 కేసులను పరిష్కరించినట్లు రూరల్ సీఐ నారాయణ రెడ్డి తెలిపారు. వాదులు, ప్రతివాదులు పరస్పర అంగీకారంతో రాజీకి రావడంతో న్యాయస్థానం సమక్షంలో చట్టబద్ధమైన విధానంలో కేసులు పరిష్కరించినట్లు పేర్కొన్నారు. కేసుల పరిష్కారానికి సహకరించిన వాదులు, ప్రతివాదులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు తమ రాజీకి వీలున్న కేసులను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## యుటిఎఫ్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలో

### మడకశిర మాస్టర్స్ ఘనవిజయం



**మడకశిర సెప్టెంబర్ 12 సీమ వార్త** పెనుకొండ లో మడకశిర ధర్మవరం టీచర్స్ మధ్య జరిగిన హోరాహోరీసెమీ ఫైనల్ క్రికెట్ పోటీలో మడకశిర జట్టు ఘనవిజయం సాధించింది.మొదట బ్యాటింగ్ చేసిన మడకశిర జట్టు నిర్ణీత 15ఓవర్స్ లో 120 పరుగులు చేసింది.మడకశిర బ్యాటర్లలో నాగార్జున పిడి 34, మహేష్ కృష్ణ 24,కెప్టెన్ మంజునాథ్ 35 పరుగులు చేశారు.అనంతరం చేదనలో ధర్మవరం జట్టు 117 పరుగులు చేసి 3 పరుగుల తేడాతో ఓడిపోయింది.మడకశిర బౌలర్లలో శివయ్య ,మంజు 2 వికెట్లు,అర్జున్, నరేష్,వంశీ తలో వికెట్ తీసి అద్భుత బౌలింగ్ తో జట్టు సమష్టి కృషితో మడకశిర జట్టు విజయం సాధించింది.బ్యాటింగ్ బౌలింగ్ లో రాణించిన కెప్టెన్ మంజు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా నిలిచాడు.గెలిచిన జట్టును అభినందిస్తూ యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు భూతన్న, మలింగప్ప,జోగప్ప ,నరసింహప్ప ఫైనల్ 20 వ తేదీన జరగనున్న రొద్దం తో ఫైనల్ మ్యాచ్ గెలిచి కప్ తేవాలని జట్టును అభినందించారు .

## దివ్యాంగుడి ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ దరఖాస్తు స్వీకరణ.



**పెనుకొండ సెప్టెంబర్ 12సీమవార్త.** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపట్టిన కొత్త పెన్షన్ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని 5వ వార్డు బోయపేట కాలనీలో నడవలేని స్థితిలో బెడ్ పేషెంట్ గా ఉన్న దివ్యాంగుడు బోయ నరేష్ ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ దరఖాస్తు ఫారాన్ని స్వీకరించారు. మంత్రి సవితమ్మ సూచనల మేరకు పట్టణ కన్వీనర్ శ్రీరాములు, స్థానిక వార్డు నాయకులు బిఎస్ రాము, ఎస్ రాము, ఈ రాము, లతో కలిసి నరేష్ యొక్క దరఖాస్తు ఫారాన్ని స్వీకరించారు, ఈ కార్యక్రమంలో పులుగూర శ్రీనివాసులు,షమూయిల్, బోయ సోముశేఖర్, సలీం బాషా,బోయ పోతన్న,అంద్రూస్ తదితరులు పాల్గొన్నారు. దివ్యాంగులు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్న అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని నాయకులు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ పెన్షన్ దరఖాస్తు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కొత్త పెన్షన్లు ధరకాస్తు కు గడువు పెంచండి...

### సర్వర్ సమస్య, మూడు రోజులు పండుగ సెలవులు, గ్రామస్తాయిలో కరెంట్ సమస్య తో ముందుకు సాగని వైనము

### , సచివాలయం దగ్గర కొత్త పెన్షన్ దారులు పడిగాపులు...



**రొద్దం సెప్టెంబర్ 12(సీమవార్త)** రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెన్షన్ల ప్రక్రియ వేగవంతంగా ముందుకు సాగలేదు అని మండల వ్యాప్తంగా తెలుస్తున్నది. గ్రామస్తాయిలో ఉన్న సచివాలయాల్లో సర్వర్ సమస్య, మూడు రోజులు వరుసగా పండుగ సెలవులు, వీటికి తోడుగా కరెంట్ సమస్య ఇలాంటి సమస్యలతో కొత్త పెన్షన్లు దారులు సచివాలయాలు దగ్గర, మీసేవల దగ్గర పాడిగాపులు కాస్తున్నారు. గడువు సమస్య సమీపిస్తున్నా కొద్ది వృద్ధులు, వికలాంగులు, ఇలాంటి తదితరులు తీవ్ర ఇబ్బందులు ఎదురకొంటున్నారని గడువు పెంచితే ప్రతి ఒక్కరికి న్యాయము జరుగుతుంది పలువురు బావిస్తున్నారు. సంబంధించిన అధికారులు, పై అధికారులకు తెలియ జేసీ కొత్త పెన్షన్లు నమోదు చేసుకునేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి

**మడకశిర సెప్టెంబర్ 12 సీమ వార్త** స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ విజయమే లక్ష్యంగా పనిచేయాలని ఎస్సి మెంబర్ వైసీ గోవర్ధన్ రెడ్డి, సమన్వయకర్త ఈరలక్కప్ప తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం శనివారం పట్టణంలోని వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. 23 వార్డుల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలి అని ఈరలక్కప్ప వివరించారు. ప్రజా సమస్యలు, కూటమి ప్రభుత్వ హామీల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని. గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. మడకశిర నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఈరల్కప్ప ఆధ్వర్యంలో, రాష్ట్రస్థాయి ముఖ్య నాయకుల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ విభాగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మడకశిర పట్టణంలోని 23 వార్డుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలమైన విజయాన్ని సాధించేలా ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి వార్డులో పార్టీ శ్రేణులు ప్రజలతో మమేకమై, స్థానిక సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం నిరంతరం ప్రజల మధ్య ఉండాలని సూచించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు విభేదాలకు తావులేకుండా ఐక్యంగా ముందుకు సాగాలని, ప్రతి వార్డులో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు.బూత్ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పార్టీ వ్యవస్థను మరింత పటిష్టం చేసి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను మడకశిర మున్సిపాలిటీలో ఎగుర వేసే విధంగా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలి. ఈ సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు ప్రజలతో మరింతగా మమేకం కావాల్సిన అవసరం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు, ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు,



స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని సూచించారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు గుర్తుచేస్తూ, ప్రస్తుత ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. ప్రతి కార్యకర్త ఒక బాధ్యత తీసుకుని ప్రజల్లోకి వెళ్లి పార్టీ విధానాలను వివరించాలని, రాబోయే స్థానిక ఎన్నికలను సమష్టి కృషితో ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలిలిసమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహంపై నాయకులు, కార్యకర్తలతో విస్తృతంగా చర్చించారు. ప్రతి వార్డులో పార్టీ బలాబలాలను అంచనా వేసి, బూత్ స్థాయిలో పార్టీ కమిటీలను మరింత చురుకుగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ప్రతి వార్డులో ప్రజల సమస్యలను గుర్తించి వాటిపై నిరంతరం పోరాటం చేయడంతో పాటు, పార్టీ నాయకత్వం ఇచ్చే కార్యక్రమాలను విజయవంతం చేయాలని నాయకులు సూచించారు. పట్టణంలోని ప్రతి కుటుంబంతో పార్టీ శ్రేణులు ప్రత్యక్ష సంబంధాలు కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారీగా హాజరైన పార్టీ శ్రేణులు ఈ సమావేశానికి రాష్ట్రస్థాయి నాయకులు, జిల్లా స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు, పట్టణ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, పట్టణ ఉపాధ్యక్షులు, మాజీ ఉపాధ్యక్షులు, మాజీ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు, పట్టణంలోని వివిధ విభాగాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, వార్డు ఇన్‌చార్జ్‌లు, మాజీ డీలర్లు, బూత్ కన్వీనర్లు, బూత్ కమిటీ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, నాయకులు, కార్యకర్తల ఉత్సాహభరితమైన హాజరుతో సమావేశం విజయవంతంగా జరిగింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మడకశిర పట్టణంలోని 23 వార్డుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలని నాయకులు, కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. ప్రజల మధ్య ఉండాలి -- ప్రజా సమస్యలపై పోరాడాలి -- పార్టీని బలోపేతం చేయాలి -- స్థానిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి" అనే లక్ష్యంతో ముందుకు సాగాలని సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పట్టణ కన్వీనర్ ఓం కుమార్ మండలం కన్వీనర్ శ్రీ రాములు రాష్ట్ర పంచాయతీ రాజ్ వింగ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి నీలకాంటాపురం తిప్పేస్వామి రాష్ట్ర మైనారిటీ వింగ్ కార్యదర్శి ఆన్సర్ ఖాన్ పట్టణ ఉపాధ్యక్షులు గోపి మాజీ కో అప్షన్ సభ్యులు ఫకృద్దీన్ జిల్లా సోషల్ మీడియా కార్యదర్శి నగేష్ జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి వసీమ్ బేగ్ పట్టణ కార్యదర్శి బాల కృష్ణ రెడ్డి పట్టణ ఎస్సి సెల్ అధ్యక్షులు ధను పట్టణ ప్రచారం విభాగం అధ్యక్షులు రఘునందన్ పట్టణ వికలాంగుల సంఘం అధ్యక్షులు జబీ ఉల్లా పట్టణ మున్సిపల్ వింగ్ అధ్యక్షులు హరి పట్టణ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ రెడ్డి, నాగ భూషణ్ రెడ్డి మరియు నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం



**లేపాక్షి సెప్టెంబర్ 12 సీమ వార్త :** లేపాక్షి మండల కేంద్రంలో 544 జాతీయ రహదారిపై శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో చిలమత్తూరు మండలంలోని కొర్లకుంట గ్రామానికి చెందిన యువకుడు శేషాద్రి దుర్మరణం చెందారు. యువకుడు శేషాద్రి స్వగ్రామమైన కొర్లకుంట నుండి హిందూపురం కు ద్విచక్ర వాహనంలో బయలుదేరారు. లేపాక్షి మండల కేంద్రానికి సమీపంలోకి రాగానే హిందూపురం నుంచి చిలమందూరు వైపు వెళ్తున్న భారీ వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో యువకుడు శేషాద్రి అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటనను చూసిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. ఎస్సై నరేంద్ర పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని మాత్రం పోస్టుమార్టం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సంఘటన ప్రాంతానికి చేరుకొని బోరున వినిపిం చారు. మృతుడికి తల్లిదండ్రులతో పాటు అన్న, తమ్ముడు ఉన్నారు. జాతీయ రహదారిపై అతివేగంగా వాహన రాకపోకలు కొనసాగడమే ఈ ప్రమాదానికి కారణమని స్థానికులు వాపోయారు. ప్రభుత్వం మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## "నిసార్" దియా "తేవార్" కో సపోర్ట్.

### ...కదిరిలో... 30 వినాయక మండపాలకు చందాలు అందజేసిన నిసార్ యాసిన్.



**కదిరి: సెప్టెంబర్ 12 సీమ వార్త.** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని కదిరి పట్టణంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న వినాయక మండపాలకు సిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ఎన్ వై పి ఎస్ ఎన్ ఫౌండర్ బీ. నిసార్ యాసిన్ అండగా నిలిచారు. మండపాల నిర్వాహకులకు స్వయంగా చందాలను అందజేశారు. వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్న సుమారు 30 వినాయక మండపాలకు చందాలు అందజేశారు. ఈ సందర్భంగా నిసార్ యాసిన్ మాట్లాడుతూ.. వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో, సోదరభావంతో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు.ప్రజా సేవతో పాటు మత సామరస్యాన్ని పెంపొందించే కార్యక్రమాలకు తనవంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు.వినాయక మండపాల నిర్వాహకులు నిసార్ యాసిన్ అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయన సేవా భావాన్ని అభినందించారు.

## గోరంట్ల నాలుగవ సచివాలయం పరిధిలో... ఆశ కార్యకర్త పోస్టు ఖాళీ.

### ... 19వ తేదీలోపు దరఖాస్తు చేసుకోండి.



**గోరంట్ల సెప్టెంబర్ 12 సీమ వార్త** గోరంట్ల పట్టణంలోని నాలుగవ సచివాలయ పరిధిలో కాళీ వదిన ఆశ వర్కర్ పోస్టుకు ఈనెల 19 లోపు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని డాక్టర్ వాసు, వెంకటేశ్వరరావు లు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి పర్యవేక్షణలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కాళీ పడ్డ ఆశ వర్కర్ పోస్టు గురించి వివరించారు. ఈనెల 19 లోపు అర్హులైన మహిళలు దరఖాస్తులు చేసుకోవాలని ఇటీవల నోటిఫికేషన్ విడుదలైందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ కళ, రహీన, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ కార్యకర్త పోస్టులకు దరఖాస్తు చేసుకోండి.



**రొద్దం సెప్టెంబర్ 12 సీమ వార్త.** పెద్దమంతూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలో ని స్వర్ణగ్రామం కలిపి పరిధిలోగల కే. మరువపల్లి ప్రభుత్వ ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్త పోస్టు భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రభుత్వ వైద్యాధికారులు రమ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వివరాలు వెల్లడిస్తూ దరఖాస్తు చేసుకునే లబ్దిదారులు తప్పనిసరిగా మహిళ అయి ఉండాలని, సంబంధిత గ్రామం/వార్డులో నివసిస్తూ ఉండాలని, వయస్సు 25--45 సంవత్సరాలు లోపు ఉండాలని, నిర్దేశించిన పదవ విద్యార్హత కలిగి ఉండాలని, తరగతి పాస్ అయి ఉండాలని సేవాభావం, ప్రజలతో సత్సంబంధాలు కలిగిన స్థానిక మహిళలకు ప్రాధాన్యత దరఖాస్తుల స్వీకరణ తేదీలు ఈ నెల 15-09-2026 నుంచి 19-09-2026 వరకు గ్రామీణ ప్రాంతాల్లో వి హెచ్ ఎస్ ఎన్ సి కమిటీ ద్వారా ఎంపిక ప్రక్రియ నిర్వహించబడుతుంది. కమిటీ ఎంపిక చేసిన టాప్--3 అభ్యర్థుల పేర్లను జిల్లా స్థాయికి పంపించి, తుది ఎంపిక చేపడతారు. అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# మండపాలకు ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా అనుమతులు పొందాలి

......మండపాల అనుమతుల నుంచి నిమజ్జనం వరకు నిబంధనలు తప్పనిసరి.......పోలీసుల స్పష్టమైన హెచ్చరిక



**డి.హీరేహాళ్, సెప్టెంబర్ 12 సీమవార్త :** వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని పోలీసులు సూచించారు. వినాయక మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో అనుమతులు పొందాలని, వేడుకల సందర్భంగా శాంతిభద్రతలకు, ట్రాఫిక్‌కు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, కళ్యాణదుర్గం ఎస్‌డీపీవో పి. రవి బాబు పర్యవేక్షణలో డి.హీరేహాళ్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి , వివిధ వినాయక మండపాల నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీసు సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, మండల స్థాయి నాయకులు, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండపాలు, స్వాగత తోరణాల ఏర్పాటుతో రహదారులు, ఫుట్‌పాత్‌లు, ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ వైరింగ్, లైటింగ్‌ను భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా నిపుణుల సహాయంతో ఏర్పాటు చేయాలని, అక్రమ విద్యుత్ కనెక్షన్లు వినియోగించ రాదన్నారు. డీజేలు, లౌడ్‌స్పీకర్లు, సౌండ్ సిస్టమ్స్‌ను ప్రభుత్వ నిబంధనలకు లోబడి మాత్రమే వినియోగించాలని, రాత్రి వేళల్లో శబ్ద నియంత్రణ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఇతర మతాలు, వర్గాల మనోభావాలను దెబ్బతీసేలా రెచ్చగొట్టే నినాదాలు, ప్రసంగాలు, పాటలు, బ్యానర్లు ప్రదర్శించరాదని స్పష్టం చేశారు. నిమజ్జనంలో అప్రమత్తత అవసరం వినాయక విగ్రహాల నిమజ్జన ఊరేగింపుల సందర్భంగా పోలీసులు సూచించిన మార్గం, సమయం, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. డి.హీరేహాళ్ మండలంలో హెచ్‌ఎల్‌సీ కాలువ వద్ద నిమజ్జనం చేసే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్నపిల్లలు, ఈత రాని వ్యక్తులు నీటిలోకి దిగకుండా నిర్వాహకులు, వాలంటీర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. నిమజ్జన ఊరేగింపుల్లో అధిక శబ్దంతో డీజేలు వినియోగించరాదని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఊరేగింపుల్లో కత్తులు, కర్రలు, ఆయుధాలు, మండే పదార్థాలు లేదా ప్రమాదకర వస్తువులు తీసుకెళ్లరాదన్నారు. బాణసంచా కాల్చడం, ప్రమాదకర విన్యాసాలు చేయడం, వాహనాలపై నిలబడి ప్రయాణించడం వంటి చర్యలకు పాల్పడరాదని తెలిపారు. మత సామరస్యానికి ప్రాధాన్యం సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు, తప్పుడు వార్తలు, రెచ్చగొట్టే పోస్టులను నమ్మవద్దని పోలీసులు సూచించారు. అలాంటి సమాచారాన్ని ఫార్వర్డ్ చేయకుండా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు, భక్తుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని నిర్వాహకులకు సూచించారు. వినాయక చవితి, నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, పోలీసుల సూచనలను ధిక్కరించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలు, పరస్పర సోదరభావం, శాంతి, సామరస్యంతో నిర్వహించుకోవాలని కళ్యాణదుర్గం ఎస్‌డీపీవో పి. రవి బాబు, రాయదుర్గం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె. వెంకటరమణ విజ్ఞప్తి చేశారు. "పండుగను ఆనందంగా జరుపుకుందాం -- నిబంధనలు పాటిద్దాం -- శాంతిభద్రతలకు సహకరిద్దాం" అని పోలీసులు పిలుపునిచ్చారు.

# .మహా ధర్నాను జయప్రదం చేయండి.

....వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వి. నరసింహారావు పిలుపు.



**గోరంట్ల సెప్టెంబర్ 12 సీమ వార్త** జిల్లా కమిటీ సమావేశం శనివారం గోరంట్ల మండల కేంద్రంలో సిఐటియు ఆఫీసు నందు అంకె ముత్యాల అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాబ్జాన్, సాంబశివ ,జిల్లా నాయకులు కొండా వెంకటేష్, ముజీబ్, మహబూబ్ బాషా ,బావయ్య, నాగభూషణ ,మహమ్మద్ తదితరులు హాజరయ్యారుఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తూ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న లక్షలాది మంది కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదు. కార్మికులకు ప్రమాద బీమా, ఆరోగ్య భద్రత, ఆర్థిక సహాయం, పిల్లల విద్య, వివాహ సహాయం, ప్రసూతి ప్రయోజనాలు తదితర సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 8వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా నిర్వహించనున్నాము. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం చట్టబద్ధంగా అందాల్సిన సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలి. ప్రమాదాల్లో మరణించిన లేదా శాశ్వతంగా అంగవైకల్యానికి గురైన కార్మికుల కుటుంబాలకు తగిన పరిహారం అందించాలి. పెండింగ్‌లో ఉన్న సంక్షేమ పథకాల దరఖాస్తులను వెంటనే పరిష్కరించి, అర్హులైన ప్రతి కార్మికుడికి ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలి. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ఈ పోరాటాన్ని విజయవంతం చేయడానికి భవన నిర్మాణ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం పిలుపునిస్తోంది. "కార్మికుల హక్కులు సాధించే వరకు పోరాటం ఆగదు!" "భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలి!" "ప్రమాద బీమా సహా అన్ని సంక్షేమ ప్రయోజనాలు కార్మికులకు అందించాలని,ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.

## నైపుణ్యాలను వెలికి తీస్తేనే... నూతన వరవడి.

.....బెస్ట్ యూనివర్సిటీలో... 5 రోజుల వ్యవస్థాపకత కార్యక్రమాలు ముగింపు.



**గోరంట్ల సెప్టెంబర్ 12 సీమ వార్త** జిల్లా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ, ఐదు రోజుల వ్యవస్థాపకత మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని శనివారం జరిగిన ముగింపు సమావేశంతో విజయవంతంగా ముగించింది. ఆవిష్కరణ మరియు వ్యవస్థాపక నైపుణ్యాలను ప్రోత్సహించే లక్ష్యంతో నిపుణుల సమావేశాలు, ఇంటరాక్టివ్ కార్యకలాపాలు మరియు ఐడియా-పిచింగ్ సెషన్‌లతో కూడిన ఈ కార్యక్రమంలో సుమారు 220 మంది వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు. పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అడ్మినిస్ట్రేటివ్ అసోసియేట్ అయిన శ్రీ రమేష్ నాయక్, మార్కెటింగ్ వ్యూహాలు, బ్రాండింగ్, ప్రమోషన్, దిగుమతి-ఎగుమతి మరియు కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్ అంశాలపై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇంక్యుబేషన్ అసోసియేట్ అయిన డాక్టర్ సమీరా భాను స్పెషల్ ఆఫీసర్ అయిన శ్రీ మహమ్మద్ ఇషానుల్లా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో సంభాషించారు. డీన్ -- అకడమిక్స్ అయిన డాక్టర్ రామ్‌గోపాల్ మోపురి ముగింపు ప్రసంగం చేస్తూ, వినూత్న ఆలోచనలను స్థిరమైన వ్యవస్థాపక సంస్థలుగా మార్చడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. కాసర్ డీన్ అయిన డాక్టర్ వందన వందనసమర్పణ చేశారు. వైస్ ఛాన్సలర్ డాక్టర్ నాగజ్యోతి, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు నిర్వాహక బృందాన్ని అభినందించారు. ఛైర్మన్ శ్రీ భరత్ లాల్ మీనా మరియు ఛాన్సలర్ డాక్టర్ రూప వాసుదేవన్, కార్యక్రమ విజయంలో చురుకుగా పాల్గొని, తమ వంతు సహకారం అందించిన ఆర్టీఐహెచ్ బృందాన్ని, అధ్యాపకులను, సిబ్బందిని మరియు విద్యార్థులను అభినందించారు.

## మలసముద్రం సచివాలయ... ఆశ వర్కర్ పోస్టుకు నోటిఫికేషన్.




**గోరంట్ల సెప్టెంబర్ 12 సీమ వార్త** ప్రాథమిక ఆరోగ్య కేంద్రము కొండాపురం, పరిధిలో గల మల సముద్రం స్వర్ణ గ్రామం నందు గల మలసముద్రం గ్రామంలో ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్త నియామకం కొరకు అర్హులైన మహిళ లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని డాక్టర్ సాయి సునీత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల పోస్ట్ భర్తీ కోసం 12. వ తేదీన పత్రిక ప్రకటన ఇవ్వడం జరిగినది. అదే గ్రామంలో నివాసం ఉన్న అర్హులైన మహిళా అభ్యర్థులు నుండి 15.9.2026 నుండి 19.9.2026 లోగా దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతున్నది. దరఖాస్తు చేయదలచిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొండాపురం వైద్యాధికారికి అందచేయవలెను. ఆశా కార్యకర్తల నియామకం గ్రామీణ ప్రాంతాల్లో అయితే, గ్రామ ఆరోగ్య, పారిశుద్ధ్య మరియు పోషకాహార కమిటీ ద్వారా ఆమోదం పొందిన ప్రతిభగల ముగ్గురు(3) అభ్యర్థుల దరఖాస్తులను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం ( పుట్టపర్తి) కు పంపడం జరుగుతుంది. అందులో " డిస్ట్రిక్ట్ హెల్త్ సొసైటీ" వారి ద్వారా ఒక పోస్ట్ కు ఒక ఆశా కార్యకర్తను సెలెక్ట్ చేయబడుతుంది అని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్. ఫై రోజా బేగం తెలియచేయడం జరిగింది.

## జనసేన గెలుపే లక్ష్యంగా...భవిష్యత్తు వ్యూహం.

....స్థానిక సంస్థల ఎన్నికల....భవిష్యత్తు వ్యూహంపై కీలక చర్చ.





**అనంతపురం సెప్టెంబర్ 12 సీమ వార్త.** అనంతపురం జిల్లాకు విచ్చేసిన స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అనంత పార్లమెంట్ సమన్వయకర్త శ్రీ సామినేని ఉదయభాను ని మర్యాద పూర్వకంగా కలిసిన గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీ వాసగిరి మణికంఠ. అనంతరం జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు, అహుడా చైర్మన్ టి.సి. వరుణ్ , శ్రీ జయరాం రెడ్డి , జయమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో శ్రీ వాసగిరి మణికంఠ పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ విజయమే లక్ష్యంగా భవిష్యత్తు వ్యూహం, పటిష్టమైన కార్యాచరణ, క్షేత్రస్థాయి సమన్వయం, పార్టీ శ్రేణుల భాగస్వామ్యం తదితర కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు సమన్వయంతో ముందుకు సాగుతూ... జనసేన విజయమే లక్ష్యంగా ప్రతి జనసైనికుడు సైనికుడిలా పనిచేయాలనే సంకల్పంతో సమావేశం కొనసాగింది. ఈ సమావేశంలో అనంతపురం పార్లమెంట్ పరిధిలోని వివిధ నియోజకవర్గాల ఇన్‌చార్జులు, పట్టణ అధ్యక్షులు, స్థానిక సంస్థల ఎన్నికల కో-ఆర్డినేషన్ టీమ్ మరియు సపోర్ట్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలతో వినాయక చవితి పండుగ జరుపుకోవాలి చప్పిడి సోదరులు






**టి సుండుపల్లి సెప్టెంబర్ 12సీమ వార్త** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని సుండుపల్లి మండల వ్యాప్తంగా ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు టీడీపీ నాయకులు చప్పిడి మహేష్ నాయుడు, టీడీపీ మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు తెలిపారు. ఆదివారం ఉదయం 7 గంటలకు మండలంలోని 13 గ్రామపంచాయతీల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సుండుపల్లి, మాడితాడు, రాయవరం, పెద్దినేని కాలువ, ముడుంపాడు, మాచిరెడ్డిగారిపల్లి, తిమ్మసముద్రం, వై.ఎన్.పాలెం, జి.రెడ్డివారిపల్లి, గుండ్లపల్లి, సోంఠంవారిపల్లి, చిన్నగొల్లపల్లి, గుంతరాచపల్లి గ్రామపంచాయతీల పరిధిలో మొత్తం పలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు ఉదయం 7 గంటలకు తమ సమీపంలోని పంపిణీ కేంద్రాలకు చేరుకొని మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా స్వీకరించాలని నిర్వాహకులు కోరారు. పర్యావరణహితమైన మట్టి విగ్రహాలతో వినాయక చవితి పండుగను జరుపుకోవాలని వారు పిలుపునిచ్చారు.

## రాముని గుడి కి... శ్రావణ్ సాయం

....రామలయానికి... మంజుల ట్రస్ట్ రూ, 10 వేల సాయం.



**గోరంట్ల సెప్టెంబర్ 12 సీమ వార్త** గోరంట్ల మండలం కొండాపురం పంచాయతీ రాంపురం గ్రామం లో ఉండు రామస్వామి దేవాలయం కోసం మంజుల ఉమెన్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మంజులమ్మ కుమారుడు డాక్టర్ శ్రావణ్ కుమార్ 10 వేల రూపాయలు విరాళము అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాంపురం గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు

## సొంత పంచాయతీ వినాయక విగ్రహానికి... లక్ష్మీనారాయణ విరాళం.



**గోరంట్ల సెప్టెంబర్ 12 సీమ వార్త** పవిత్రమైన వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మండలంలోని పూలేరు పంచాయతీ కేంద్రంలో గ్రామస్తులు ఏర్పాటు చేస్తున్న వినాయక విగ్రహ ఏర్పాటుకై తన వంతు బాధ్యతగా మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా శనివారం గ్రామంలో విగ్రహ ఏర్పాటు నిర్వాహకులకు బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ రూ, 5,216 నగదు విరాళంగా అందజేసి తన మనవత్వాన్ని తనలోని దైవభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, పొగాకు హరి, టైలర్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు మూడు నెలలుగా వేతనాలేవి..?

### పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి లేకుంటే విధుల బహిష్కరణ

### ప్రజా హక్కుల పోరాట సమితి జిల్లా ఇన్‌చార్జి దోర్నాల మల్లేశం హెచ్చరిక

**వికారాబాద్ :** వికారాబాద్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న మున్సిపల్ అధికారులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ప్రజా హక్కుల పోరాట సమితి వికారాబాద్ జిల్లా ఇన్‌చార్జి దోర్నాల మల్లేశం హెచ్చరించారు. కార్మికులకు రావాల్సిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దోర్నాల మల్లేశం మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులతో నిరంతరం శ్రమ చేయించుకుంటూ, వారికి చెల్లించాల్సిన వేతనాలను మాత్రం నిలిపివేయడం సరికాదన్నారు. కార్మికుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ అధికారులు పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే పెండింగ్ వేతనాలను విడుదల చేయకపోతే పారిశుద్ధ్య కార్మికులతో కలిసి విధులను బహిష్కరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్మికుల సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, వేతనాల చెల్లింపునకు చర్యలు తీసుకునేలా అధికారులపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు.

## యువతతో ఆత్మీయంగా మెతుకు ఆనంద్..

### నవాబుపేటలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి సందడి

**వికారాబాద్ :** నవాబుపేట మండలంలో నిర్వహించిన ఓ ప్రైవేట్ ఫంక్షన్‌కు బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌తో కలిసి వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక యువతతో మెతుకు ఆనంద్ ఆత్మీయంగా మమేకమై వారితో కొద్దిసేపు మాట్లాడారు. యువత యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న ఆయన, వారి సమస్యలు, స్థానిక పరిస్థితులపై చర్చించారు. ఈ సందర్భంగా యువతతో సరదాగా ముచ్చటిస్తూ ఆత్మీయ వాతావరణాన్ని నెలకొల్పారు. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, మెతుకు ఆనంద్ కలిసి కార్యక్రమానికి హాజరు కావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లోనూ ఉత్సాహం నెలకొంది.

## రాజీ మార్గమే సత్వర న్యాయానికి మార్గం.!

### జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం

**వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని శనివారం వికారాబాద్ కోర్టు ప్రాంగణంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ హాజరయ్యారు. జిల్లా పోలీస్ శాఖ తరఫున అదనపు ఎస్పీ రాజేష్ మీనా పాల్గొని, లోక్ అదాలత్ నిర్వహణకు పోలీస్ శాఖ తరఫున పూర్తి సహకారం అందించారు. ఈ సందర్భంగా న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను పరస్పర అంగీకారం, రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ చక్కటి వేదిక అని అధికారులు తెలిపారు. దీని ద్వారా కక్షిదారులకు సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు సత్వర న్యాయం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి పి. ప్రదీప్ నాయక్, జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ఏ. రాధిక, సీనియర్ సివిల్ జడ్జి ఎం. వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్. శాంతిలత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్. వైష్ణవి, జిల్లా సంక్షేమ అధికారి కె. కాంతారావు, డీఎల్ఎస్ఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను ప్రతిష్ఠిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

**పరిగి :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్ రెడ్డి వారి నివాసంలో తమ్మన్నగారి ఉమా రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

తమ్మన్నగారి ఉమా రామ్మోహన్ రెడ్డి గారు,యువ నాయకులు, టీపీసీసీ మెంబర్ డాక్టర్ టి.రితిక్ రెడ్డి గారు స్థానిక నాయకులతో కలిసి ప్రజలకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

మట్టి వినాయకుల వినియోగం ద్వారా పర్యావరణాన్ని కాపాడటంతో పాటు సంప్రదాయాలను పరిరక్షించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పార్థసారథి పంతులు, మున్సిపల్ చైర్మన్ రజిత వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్మన్లు పరశురాం రెడ్డి, ఆంజనేయులు ముదిరాజ్, కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్రాములు, రామకృష్ణ రెడ్డి, వైస్ చైర్మన్ రాజ పుల్లారెడ్డి కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల...ఆత్మగౌరవం పెంచేలా బాబు పాలన..!!

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీసీలంటేనే టీడీపీ అని స్పష్టంచేశారు. బీసీల ఆత్మగౌరవం పెంచేలా సీఎం చంద్రబాబునాయుడు పాలిస్తున్నారన్నారు. గత ఎన్నికల ముందు మంత్రి నారా లోకేష్ నిర్వహించిన పాదయాత్రలో బీసీ రక్షణ చట్టం అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, బీసీ రక్షణ చట్టం అమలుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కోర్టుల్లో బలంగా నిలబడేలా ఈ చట్టానికి తుదిమెరుగులు దిద్దుతున్నామన్నారు. దీనిలో భాగంగా మంత్రివర్గ ఉప సంఘంతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో సమావేశాలు నిర్వహించామన్నారు. బీసీలను కులం, వృత్తుల పేరుతో దూషించినా, సంఘ బహిష్కరణలు చేసినా చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామన్నారు. జిల్లాల్లో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేస్తామని, రెండు నెలల్లో కేసుల దర్యాప్తు పూర్తి చేసేలా నిబంధనలు రూపొందించామని తెలిపారు. బీసీ రక్షణ చట్టాన్ని కోర్టుల్లో నిలబడేలా రూపొందిస్తున్నామన్నారు. ఇప్పుడు 156 బీసీ కులాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కార్పొరేషన్ల చైర్మన్ల నుంచి అభిప్రాయాలు తీసుకున్నామని తెలిపారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఏపీలోనే బీసీ రక్షణ చట్టం అమలుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సవిత తెలిపారు.



**బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసి తీరుతాం...**

స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతామని మంత్రి సవిత స్పష్టం చేశారు. 19987 అన్న ఎన్టీఆర్ తొలిసారిగా బీసీలకు రిజర్వేషన్లకు అమలు చేశారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు 34 శాతానికి రిజర్వేషన్లు పెంచారన్నారు. 2019 తరవాత అధికారంలోకి వచ్చిన జగన్ ...బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి కుదించారన్నారు. గొడ్డలి పార్టీ చర్యతో బీసీలకు రాజకీయంగా తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. మరోసారి 34 శాతం రిజర్వేషన్ల కల్పనకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రి సవిత తెలిపారు.

**ధైర్యంగా ప్రజల్లోకి వెళుతున్నాం**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన 26 నెలల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 90 శాతం అమలు చేశామని మంత్రి సవిత తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాల్లో అత్యధికంగా బీసీలే లబ్ధిపొందుతున్నారన్నారు. ఒకవైపు సంక్షేమ పథకాలు, మరో వైపు అభివృద్ధి కార్యక్రమాలను సీఎం చంద్రబాబునాయుడు చేపడుతున్నారన్నారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా రహదారుల నిర్మాణం చేపట్టామన్నారు. అన్ని ప్రాంతాల్లో పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామన్నారు. ప్రజల్లోకి ధైర్యంగా కూటమి నాయకులు, కార్యకర్తలు వెళ్లేలా సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని కొనియాడారు.

త్వరలో ఆదరణ 3.0ను అమలు చేస్తామని మంత్రి సవిత తెలిపారు.

**జగన్ కు ఓటమి భయం**

సీఎం చంద్రబాబునాయుడు పాలనపై ప్రజల్లో సానుకూలత వ్యక్తమవుతోందని మంత్రి సవిత తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానిదే విజయమని ధీమా వ్యక్తంచేశారు. జగన్ లో మరో ఓటమి భయం కనిపిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీసీ కార్పొరేషన్ల చైర్మన్లకు మంత్రి సవిత దిశానిర్దేశం చేశారు. బీసీ రక్షణ చట్టంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల అమలుకు కృషి చేస్తున్న సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, మంత్రి నారా లోకేష్ కు, మంత్రి సవితకు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి సవితకు ఘనంగా సత్కరించారు. అంతకు ముందు మంత్రి సవిత... అన్న ఎన్టీఆర్, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, పలు బీసీ సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్లు వీరంకి వెంకట్ గురుమూర్తి, నందం అబద్ధయ్య, పేరెపి ఈశ్వరరావు, నర్సింహాయాదవ్, మల్లెల ఈశ్వర్, దేవేంద్రప్ప, చిలకలపూడి పాపారావు, కొల్లు పెద్ది రాజు, సీఆర్ రాజన్, రుద్రకోటి సదాశివ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# కొనుగోలు దారుడు....ప్రశ్నించే తత్వం నేర్చుకోవాలి..

**పుట్టపర్తి, సెప్టెంబర్ 12: సీమ వార్త.** వస్తువుల ప్రత్యక్ష కొనుగోలు నుంచి ఆన్‌లైన్ సేవల వరకు వినియోగదారులకు సంపూర్ణ అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని, వినియోగదారుల హక్కుల పరిరక్షణే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ మౌర్య భరద్వాజ్ అన్నారు. పుట్టపర్తిలోని సాయి ఆరామం కాన్ఫరెన్స్ హాల్‌లో 16వ జాతీయ వినియోగదారుల అవగాహన సదస్సు, మహాసభలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ కన్స్యూమర్ కోఆర్డినేషన్ కౌన్సిల్ న్యూఢిల్లీ సంయుక్త ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆహార, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ సహకారంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నారు.సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినియోగదారులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి "ఒకే సంస్థ -- ఒకే గళం" అనే భావనతో విధానపరమైన నిర్ణయాల్లో వినియోగదారుల హక్కులను బలంగా వినిపించాలనే లక్ష్యంతో 1990లో సీసీసీ ఆవిర్భవించడం వినియోగదారుల ఉద్యమంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా అభివర్ణించారు.శ్రీ సత్యసాయి జిల్లాలో వినియోగదారులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై మరింత అవగాహన కల్పించేందుకు వివిధ శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.





ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

సభాధ్యక్షులు, క్యాప్కో /సీసీసీ చైర్మన్ శ్రీ జి. సురేష్ కుమార్ మాట్లాడుతూ, వినియోగదారులు తమ హక్కులపై అవగాహన పెంచుకుని "ప్రశ్నించే తత్వాన్ని" అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.శ్రీ సత్యసాయి నడయాడిన పవిత్ర పుట్టపర్తి నేలపై జాతీయ స్థాయిలో వినియోగదారుల ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో ఈ సదస్సు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. సదస్సుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్న ప్రభుత్వ యంత్రాంగానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సదస్సులో సీసీసీ జాతీయ చైర్మన్ శ్రీ అభిషేక్ శ్రీవాస్తవ, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ డైరెక్టర్ శ్రీమతి ప్రేమ సంజని పట్నాల, ప్రొఫెసర్ అనిల్ జవహరి, క్యాప్కో గౌరవ చైర్మన్ శ్రీ నాగేశ్వరరావు, సీసీసీ వ్యవస్థాపకులు శ్రీ ఎం. కృష్ణారెడ్డి, మాజీ చైర్మన్ శ్రీ షాజీ, హైకోర్టు అడ్వకేట్ శ్రీ సునీల్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

సీసీసీ 35 ఏళ్ల ప్రస్థానం

సి సి సి ఆవిర్భవించి 35 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అతిథులు ప్రత్యేక పోస్టర్‌ను ఆవిష్కరించారు. వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారంలో డిజిటల్ విధానాలు, ఆన్‌లైన్ న్యాయ ప్రక్రియలు కీలకంగా మారుతున్నాయని వక్తలు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో వినియోగదారుల చైతన్యం, ఎంఆర్పి అమలు, ఆహార భద్రత, సురక్షిత డిజిటల్ లావాదేవీలపై గత 15 సంవత్సరాలుగా క్యాప్కో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తోందని తెలిపారు.

కొత్త సాంకేతిక సవాళ్లపై చర్చ

ప్రస్తుత ఆధునిక కాలంలో వినియోగదారులు కేవలం ధర, నాణ్యత సమస్యలకే పరిమితం కాకుండా ఈ-కామర్స్, ఆన్‌లైన్ మోసాలు, తప్పుడు ప్రకటనలు, డేటా రక్షణ, కృత్రిమ మేధస్సు , డిజిటల్ చెల్లింపులు, ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటి అనేక కొత్త సవాళ్లను ఎదుర్కొంటున్నారని ప్రతినిధులు తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న సదస్సులో ప్రధానంగా డిజిటల్, ఆర్థిక రంగాల్లో వినియోగదారుల అవగాహన పెంపు.ఆహార, ఆరోగ్య భద్రతను మెరుగుపరచడం.యువతను వినియోగదారుల ఉద్యమంలో భాగస్వాములను చేయడం. ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత సులభతరం చేయడం.భవిష్యత్ జాతీయ వినియోగదారుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం.వంటి అంశాలపై చర్చలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు."సమస్యలపై వ్యక్తిగతంగా పోరాడటం కంటే... ఉమ్మడి కార్యాచరణతోనే వినియోగదారుల హక్కుల పరిరక్షణ సాధ్యమవుతుంది" అనే సందేశంతో జాతీయ స్థాయిలో వినియోగదారుల సంఘాలను మరింత బలోపేతం చేయాలని సదస్సు పిలుపునిచ్చింది.మధ్యాహ్నం నిర్వహించిన ప్రత్యేక వినియోగదారుల అవగాహన కార్యక్రమంలో ప్రతినిధులు రామ్ అవతార్, అమృత్ లాల్ షాహ్, భైక లక్ష్మి, పవన్ గోయల్, నాగార్జున, విజయలక్ష్మి, మిశ్రా తదితరులతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.పది రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరై జాతీయ స్థాయిలో వినియోగదారుల ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.

